ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 03, నవంబర్ 2023 16 పేజీలు



## వైభవోపేతంగా రామయ్య కళ్యాణం

16వ పేజీలో...





వివాదమంతా దళిత బంధు చుట్టూ
లక్షల్లో కలెక్షన్స్..
ఎలక్షన్స్‌లో ఎఫెక్ట్
ఓటుకోసం వెళితే చేటు తప్పదేమో
కాంగ్రెస్ కార్యకర్తల్లో టెన్షన్
ప్రజల్లో వ్యతిరేకత...
మావోలనుండి హెచ్చరిక
దళితుల సొమ్ముతిన్న పాపం..
కాంగ్రెస్‌పార్టీకి కానుందాశాపం..
ప్రలోబాలు పెట్టినా పార్టీమారలేదట
ప్రజల సొమ్ములు తినడమేవారి బ్రాండట

# కారు మబ్బులు కమ్మేస్తున్నాయి



### కాంగ్రెస్ చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

కాంగ్రెస్ పార్టీలో కలెక్షన్ల వ్యవహారం ఆపార్టీని కకావికలం చేస్తోంది. ఎన్నికల వేళ మళ్ళీ నిస్వార్థంగా ఓటును అడిగే హక్కును కాంగ్రెస్ అభ్యర్థి కోల్పోయారనే చర్చలు జోరుగానే సాగుతున్నాయి. మరోసారి గెలిచే అవకాశాన్ని హస్తం పార్టీ స్వయంకృతాపరాదంతో చేజేతులా చేజార్చుకునే పరిస్థితిని తెచ్చేసుకుంది. ప్రతిపక్షంలో ఉండీ ప్రజల సొమ్ములు తిన్నారనే పాపాన్ని చివరి క్షణాల్లో మూటగట్టుకున్న నేతలు ప్రస్తుతం ఎన్నికల ప్రచారానికి వెళితే ఎదురయ్యే పరాభవాన్ని తలుచుకొని ఆందోళన చెందుతున్నారనేది జనమెరిగిన సత్యం

ప్రభాతవార్త క్రైం బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం

2వ పేజీలో...



2వ పేజీలో...

## బొగ్గు రవాణాకు

# పాత బండ్లు

లైట్.. ఇండికేట్... సరైన బ్రేకులు లేకుండానే రోడ్లపైకి
బ్రేక్ టెస్టింగ్ చేయకుండానే కాసులకు కక్కుర్తి పడి అనుమతులు
సింగరేణి అధికారుల నిర్లక్ష్యంతో తరచుగా ప్రమాదాలు
భయంతో లారీలు నడుపుతున్న డ్రైవర్లు

**కొత్తగూడెం, ప్రభాతవార్త:**
సింగరేణి బొగ్గు ఉత్పాదన సంస్థలో ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. రక్షణ వారోత్సవాల పేరుతో అన్ని గనులు, డిపార్ట్‌మెంట్‌లలో కార్మికులు, ఉద్యోగులకు అవగాహన కల్పిస్తూ ప్రమాదరహిత సింగరేణిగా తయారు చేసేందుకు ఉన్నత అధికారులు చూస్తుంటే కొంతమంది అధికారులు కాసులకు కక్కుర్తి పడి పాతబడిన లారీలకు ఎలాంటి టెస్టులు చేయకుండాను సింగరేణిలో బొగ్గు రవాణాకు అనుమతిస్తున్నారు. ఎక్కువగా ఇల్లెందు కోయగూడెం ఓసీ నుంచి సిండికేటర్, బ్రేకులు సరిగా లేని లారీల ద్వారా బొగ్గు రవాణా జరిపిస్తున్నారు. అన్ని రకాల టెస్టింగ్‌లు చేసిన తర్వాత అన్నిట్లో పాసైన బండ్లను మాత్రమే అనుమతించాల్సి ఉంటుంది. కానీ కొంతమంది మాత్రం ముడుపులు తీసుకొని బ్రేక్ టెస్టింగ్ చేయకుండానే పాత బండ్లను నడిపిస్తున్నారు.



16వ పేజీలో...

## మరోసారి అవకాశం ఇస్తే మూడింతల అభివృద్ధి

-5న ఖమ్మం, కొత్తగూడెంలో ప్రజా ఆశీర్వాద సభలు
-ఖమ్మం నియోజకవర్గానికి మంత్రి పదవి ఇచ్చిన ఘనత కేసీఆర్‌దే
-రూ.253కోట్లు కేవలం రఘునాధపాలెం మండలానికి కేటాయించాం : మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



8లో...

## సీపీఐకి ప్రజా ప్రతినిధులు, జిల్లా స్థాయి నాయకుల రాజీనామా

ఒక్క సీటు కోసం అమరుల త్యాగాలను, సిద్ధాంతాలను తుంగలో తొక్కుతారా
సీపీఐ కౌన్సిలర్ల రహస్య సమావేశం
కూనంనేనికి కాకుండా బీసీ అభ్యర్థి సాబీర్‌పాషాకు కేటాయించాలని తీర్మానం
కౌన్సిలర్ల అభిప్రాయంపై పార్టీ అంతర్గత విషయం... చర్చించి పరిష్కరించుకుంటాం : సాబీర్‌పాషా



8లో...

## కాంగ్రెస్ పార్టీని బతికించాల్సిన ఆవశ్యకత ఆసన్నం

కేసీఆర్‌ను పామ్‌హౌస్‌కి పరిమితం చేస్తాం : తుమ్మల, పొంగులేటి పిలుపు
ఖమ్మంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

# కారు'మబ్బులు' కమ్మేస్తున్నాయి

**(మొదటి పేజీ తరువాయి..)**

అటు భద్రాద్రి కొత్తగూడెం ఇటు ములుగుజిల్లాల్లో మమేకమై ఉన్న భద్రాచలం నియోజకవర్గంలో సిట్టింగ్ ఎంఎల్ఏకు చుక్కెదురవుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి.స్థిరమైన,సాంప్రదాయక ఓటుబ్యాంకు ఉన్న ఈనియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ గెలుపు రేసులో ముందేఉంటోంది.అక్రమంలోనే గత ఎన్నికల్లో ములుగుజిల్లాకు చెందిన అభ్యర్థిని తెచ్చి ఎన్నికలకు కొద్ది రోజులముందే ప్రకటించి ఇక్కడనుండి పోటీకిదింపితే ప్రజలు ఆదరించారు.మంచోడు అనే ముసుగుతో ఇక్కడకు వచ్చిన స్థానికేతర అభ్యర్థిని భద్రాద్రి ప్రజలు అక్కున చేర్చుకున్నారు.అయితే గెలిచాక మంచిన ముంచేసిన నేతలు కనీసం ప్రధాన ప్రతిపక్షపాత్రను సైతం పోషించలేదనే అపవాదును ఎదుర్కొన్నారు.నియోజకవర్గంలో అధికారపార్టీని కాదని ప్రతిపక్షమైనా,స్థానికేతరుడైనా ఓటువేసి ఎంఎల్ఏని చేస్తే వారు ప్రజలకే పోటుపొడిచే పనిలో పడిపోయారు.గెలిచాక కనీసం ప్రజలను కలిసే ప్రయత్నమే చేయనివారు స్కీముల మాటున స్కాములు మాత్రం చేసేసారు.ప్రస్తుతం ఆస్కామే వారిని పామైకాటేసే పరిస్థితి వచ్చేసింది.

**పాపం దళితుల సొమ్ములే తినేసారు**

ప్రతిపక్షమైనా అధికారపక్షాన్ని సైతం కాదని పట్టం కట్టినా కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలువలేకపోయిందనే భావన నియోజక వర్గవ్యాప్తంగా ఉంది.మొదట్లో కొద్దికాలం వరకూ గెలిచాక ప్రజలను మరిచారనే ఆరోపణలు మాత్రమే కాంగ్రెస్ నేతలపైన ఉండేవి.ఎంఎల్ఏ ప్రజల్లోకి రావడంలేదనే విమర్శలు మాత్రమే వినిపించేవి.ప్రభుత్వ పథకాలను అర్హులకు అందేలా ప్రతిపక్షంగా పోరాటంచేయడంలేదనే నిరసనలు వ్యక్తమైయ్యేవి.కానీ ప్రతిపక్షంలో ఉండి ప్రజలతరుపున ఉండాల్సిన కాంగ్రెస్‌నేతలు ప్రభుత్వ పథకాలనే అడ్డంపెట్టుకొని కోట్లలో వసూళ్ళు చేసారనే అవినీతి ఆరోపణలు ఎదుర్కోవడం విశేషం.కలెక్షన్లకు కేరాఫ్ కాంగ్రెస్ అనేలా భద్రాచలం నియోజకవర్గంలో ఘనతను సంపాదించుకున్న హస్తంపార్టీ ప్రస్తుతం ఎన్నికల్లో ఓట్లను అడిగేందుకు వెళ్ళే క్రమంలో దళితులనుండి అడుగడుగునా ఎదురైయ్యే వ్యతిరేకతను ఎలా ఎదుర్కోవాలో అనే అంతర్మథనంలో ఉంది.వెల్లిన ప్రతిచోటా దళితులనుండి ఎదురైయ్యే వ్యతిరేకత ప్రచారంలోకి వస్తే అది రాష్ట్రస్థాయిలో పార్టీకి చెడ్డపేరు తెచ్చేఅవకాశం ఉందనే ఆలోచన సామాన్య కాంగ్రెస్ కార్యకర్తల్లో నెలకొంది.

భద్రాచలం నియోజక వర్గం వ్యాప్తంగా దళితబంధు పేరుతో కాంగ్రెస్‌పార్టీలోని అవినీతి నేతలు (కొందరుమాత్రమే) లబ్దిపొందిన మాట జగమెరిగిన సత్యం.ఈ విషయంలో కాంగ్రెస్‌పార్టీ తప్పించుకునే పరిస్థితి లేదు.నియోజకవర్గం వ్యాప్తంగా కోట్లల్లో వసూళ్ళు చేసారని ఆ వసూళ్ళలో మంచితనం అనేముసుగులో వచ్చిన వ్యక్తులనుండి మండలస్థాయిలోని ముఖ్యనేతలవరకూ ప్రమేయం ఉందనే విషయం బాగా ప్రచారానికి నోచుకుంది.అయితే దళితబంధు రాకముందే లబ్దిదారులనుండి ముందుగానే లక్షల్లో వసూళ్ళ తంతు యుద్ధప్రాతిపదికన సాగింది.తీరా ఆపథకం తమదరికి చేరకముందే ఎన్నికల వచ్చేయడంతో సొమ్ములు ఇచ్చిన లబ్దిదారుల్లో ఆందోళన మొదలైంది.దీంతో భాదితులు తమ సొమ్ముల కోసం రోడ్డెక్కే పనిలో పడ్డారు.ఎన్నికల ప్రచారానికి వచ్చే కాంగ్రెస్ నేతలను నిలదీసి తమ సొమ్ములు తీసుకునే ప్రయత్నాలు చేయాలనే నిర్ణయంతో ఉన్నారట.ఇప్పటికే కొందరు భాదితులు నేరుగా మీడియా ముందుకు వచ్చిన పరిస్థితి ఉంది.దీంతో కాంగ్రెస్ అభిమానులు(కాంగ్రెస్‌లో అవినీతిపరులు మినహా) తలలు పట్టుకుంటున్నారు.

**మావోల లేఖతో దెబ్బమీదదెబ్బ...**

ఎన్నికల వేళ కాంగ్రెస్‌పార్టీకి ఎదురుదెబ్బలు తగులుతున్నాయి.నియోజక వర్గంలో కొద్దోగొప్పో కాంగ్రెస్‌పార్టీ బలంగా ఉన్న మండలం ఏదంటే అది వెంకటాపురం మండలం అని చెప్పొచ్చు.ఇక్కడ కాంగ్రెస్ నేతల పార్టీ ఓటుబ్యాంకును కాపాడుకుంటూ అధికారపార్టీకి దీటుగా రాజకీయాలు చేస్తున్న పరిస్థితి ఉండేది.అయితే వెంకటాపురం మండలంలో కాంగ్రెస్ పార్టీకి సాంప్రదాయకమైన ఓటు బ్యాంకు ఉండటమే కాకుండా ఇక్కడ అధికారపార్టీకి చెందిన కొందరు నేతలపట్ల ప్రజల్లో ఉన్న వ్యతిరేకత ఆపార్టీకి అనుకూలంగా ఉండేది.అయితే పార్టీకి ఏదో శాపం శని పట్టినట్లుగానే ప్రజల్లో ఎవరికైతే వ్యతిరేకత ఉందో ఆనేతలే కాంగ్రెస్ కండువాలు కప్పుకోవడంతో మండలంలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి.ఇటీవలె బిఆర్ఎస్‌పార్టీనుండి కొందరు నాయకులు కాంగ్రెస్‌లో చేరిన నేపధ్యంలో హస్తంపార్టీలోనే నిక్కచ్చిగా నిర్మొహమాటంగా ఉండే నేతలు అసంతృప్తిని వ్యక్తపర్చారు.వారిచేరికవల్ల లాభంకన్నా నష్టమే ఎక్కువగా ఉంటోందని గతంలో వారు బిఆర్ఎస్‌లో ఉండటంవల్లే కాంగ్రెస్‌కు క్రేజ్ వచ్చిందని ఇప్పుడు వారిని పక్కన పెట్టుకొంటే పార్టీకి ఎదురుదెబ్బలు తగులుతాయనే అభిప్రాయాలు వ్యక్తమైయ్యాయి.వారు అనుకున్నట్లుగానే పార్టీకి నష్టంవాటిల్లే లేఖ మావోల నుండి విడుదల కావడం కాంగ్రెస్ శ్రేణుల్లో ఆందోళన కలిగిస్తోంది.బిఆర్ఎస్ నుండి ఇటీవలె కాంగ్రెస్‌లోకి వచ్చిన ఓ కుటుంబానికి చెందిన యువనేతపై మావోయిస్టులు లేఖ పంపడం భద్రాచలం నియోజకవర్గంలోతీవ్రచర్చకు దారితీస్తోంది.పంచాయితీలు సెటిల్‌మెంట్ల పేరుతో యువనేత చేస్తున్న ఆగడాలు,పోలీసుల అండదండలు ఉన్నాయనే ధీమాతో ఇదేమి న్యాయంఅని ప్రశ్నించేవారిని వేదింపులకు గురిచేయడంతోపాటు స్వలాభం కోసం భావివాదాలు సృష్టిస్తున్నాడని అలాంటి వ్యక్తికి సహకరించినా తిరిగినా ప్రజలచేతుల్లో శిక్ష ఉంటోందంటూ లేఖలో పేర్కొన్నారు.దీంతో వెంకటాపురం మండలంలో కాంగ్రెస్‌లో భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తంఅవుతున్నాయి.ఓవైపు దళితబంధు పేరుతో వస్తోన్న విపత్తును ఎదుర్కొని ఎలా ప్రచారంచేయాలో తెలియక సతమతంఅవుతున్న నేతలకు మావోల హెచ్చరికలు ఆందోళన కలిగిస్తున్నాయి.దళితబంధు వసూళ్ళు,బిఆర్ఎస్ నేతల చేరిక పార్టీకి శాపంగానే మారతాయని,దళితుల నిరసనలనుండి ఎలాతప్పించుకోవాలనే ఆందోళనల నేపద్యంలో భద్రాచలం నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ ప్రచారం రాష్ట్రంలోనే ప్రత్యేకతను సంతరించుకునే అవకాశాలు ఉన్నాయనేది యధార్థం.

**పార్టీ మారకపోవడం ఒక్కటే...**

భద్రాచలం ఎంఎల్ఏ అభ్యర్థిగా తిరిగి సిట్టింగ్ ఎంఎల్ఏకే అవకాశం ఇవ్వడంపై కాంగ్రెస్ పెద్దలు చెపుతున్న గొప్పలు హాస్యాస్పదంగానే ఉన్నాయి.అధికారపార్టీనుండి అవకాశం ఉన్నా భద్రాచలం ఎంఎల్ఏ పార్టీ మారలేదనే ఒక్క కారణం తిరిగి ఆయనకే టిక్కెట్ ఇచ్చేలా చేసింది.కానీ నియోజకవర్గంలో దళితబంధుమాటున సాగిన కలెక్షన్ల అరాచకం పార్టీకి నష్టంఅనే విషయం కాంగ్రెస్ పెద్దలకు ఎందుకుఅర్థంకాలేదో అనేది ఇక్కడ ప్రశ్నార్థకం.నియోజకవర్గంలో ప్రాజెక్టుకు అడ్డుకునే విషయంలో ఆర్థికపరమైన భారీడిమాండ్లే కారణం అనేది కాంగ్రెస్ అధిష్ఠానంకు వారి నిఘా విభాగాలు తెలియవర్చలేదా..?అనే చర్చలు నియోజకవర్గంలో సాగుతున్నాయి.అధికారపార్టీ ప్రలోభాలు పెట్టిన తమ ఎంఎల్ఏ పార్టీ మారలేదనే అభిమానం అధిష్ఠానం చూపిస్తున్నా దళితులనుండి సొమ్ములు వసూళ్ళు చేయడాన్ని సమర్దిస్తారా అనే ప్రశ్నలు ప్రశ్నార్థకంగానే మిగిలిపోతున్నాయి.

# బొగ్గు రవాణాకు పాత బండ్లు..

**(మొదటి పేజీ తరువాయి..)**

ముందు వెళ్తున్న లారీలు, వెనుక నుంచి వచ్చే లారీలు, మూలమలుపు వద్దకు రాగానే చాలా మంది డ్రైవర్లు పాత బండ్లను చూసి మరింత భయాందోళన చెందుతున్నారు. అసలు ప్రమాదాలు లేని సింగరేణి సంస్థగా మార్చేందుకు అధికారులు చూస్తుంటే కొంతమంది ద్వారా సంస్థకు చెడ్డపేరు వచ్చే ప్రమాదం ఉందని పలువురు చెప్తున్నారు.

**- లైట్.. ఇండికేట్... సరైన బ్రేకులు లేకుండానే రోడ్లపైకి**

సింగరేణి సంస్థలో కొత్తగూడెం పీవీకే, కోయగూడెం, ఇల్లెందు ఓసీల నుంచి లైట్... ఇండికేటర్.. సరైన బ్రేకులు లేని పాత టిప్పర్లను తిప్పుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు జరిగిన సంఘటనలే ఇందుకు నిదర్శనం అంటు పలువురు లారీల డ్రైవర్లు చెప్తున్నారు. అసలు బ్రేకులు ఉన్నాయా లేవా, బండి మంచి కండీషన్‌లో ఉందా లేదా అని ఏవీ పట్టించుకోకుండానే అధికారులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేస్తున్నారు. పర్మిట్ ఇవ్వడంతో ఆ లారీల ద్వారా మంచి కండీషన్‌లో ఉన్న లారీల డ్రైవర్లు భయపడుతున్నారు. ఎటు వైపు నుంచి ఎలాంటి ప్రమాదం తీసుకొస్తాయో కూడా తెలియకుండా తయారైందని డ్రైవర్లు చెప్తున్నారు.

**- సింగరేణి అధికారుల నిర్లక్ష్యంతో తరచుగా ప్రమాదాలు**

కోయగూడెం, ఇల్లెందు పీవీకే నుంచి వచ్చే కండీషన్ లేని లారీల ద్వారా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల దసరా పండుగ మరుసటి రోజు కోయగూడెం ఓసీలో రెండు లారీలు ఢీ కొన్నాయి. అదే విధంగా మూడు నెలల క్రితం ఆగి ఉన్న లారీని ఢీ కొట్టగా ఒక వ్యక్తి చనిపోయాడు. ఆ లారీకి ఇండికేటర్ లేదు. సరైన లైట్ లేదు. అందుకోసం అతను ఆగి ఉన్న లారీని ఢీ కొట్టి అక్కడికక్కడే మతి చెందాడు. కోయగూడెం నుంచి ఇల్లెందు, కొత్తగూడెం పీవీకేకు ఈ లారీలు తిరుగుతున్నాయి. సింగరేణి అధికారుల నిర్లక్ష్యం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయి. కండీషన్‌లో బండ్లు ఉన్నాయా లేదా అని తెలుసుకోకుండా, అసలు అవేమీ లేకపోయినా సరే బండి ఉందంటే ఉంది అన్నట్లు పేరుకు మాత్రం ఉన్నా కానీ అధికారులు అనుమతించడంతోనే ఇలాంటి ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయి.

**- నిద్రావస్థలో సింగరేని నిఘా విభాగం**

సింగరేణి సంస్థలో ఎలాంటి అవినీతి అక్రమాలు జరగకుండా నిరంతరం పర్యవేక్షించే నిఘా విభాగం నిద్రావస్థలో ఉందా అని పలువురు ఉద్యోగులు, కార్మికులు ఆరోపిస్తున్నారు. సింగరేణి సంస్థలో బొగ్గు రవాణాలో ఉపయోగించే పాత లారీలకు కండీషన్ లేకపోయినా కానీ కాసులకు కక్కుర్తి పడి వాటిని అనుమతించిన అధికారులపై ఎందుకు యాక్షన్ తీసుకోవడం లేదు.? అంటే ప్రమాదాలు జరుగుతున్నా అందుకు కారణాలు.? అసలు ప్రమాదాలు తరచుగా ఎందుకు జరుగుతున్నాయి.. లారీల కండీషన్లు ఎలా ఉన్నాయి.. ఎందుకు అనుమతించారు..? అనే కోణంలో నిఘా విభాగం ఎందుకు ఆలోచించడం లేదంటూ ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సింగరేణి విజిలెన్స్ విభాగం దృష్టి సారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## రూ.1.59 లక్షల నగదు పట్టివేత

**కొత్తగూడెం క్రైం, నవంబర్ 2 - ప్రభాతవార్త:** ఎన్నికల ప్రవర్తనా నియమావళిలో భాగంగా పోలీసులు చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి అక్రమంగా మద్యం, డబ్బులు తరలిపోకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నారు. గురువారం అశ్వారావుపేటలో రూ.79 వేలు, భద్రాచలంలో రూ.80 వేలు నగదును పట్టుకున్నారు. మొత్తం రూ.1.59 లక్షల నగదును పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే చిరుమర్తి**

**కట్టంగూర్, నవంబర్ 2 (ప్రభాతవార్త)**

బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. గురువారం రాత్రి మండలంలోని రామచంద్రాపురం, అయిటిపాములలో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు మద్దతుగా రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, చింతల సోమన్నలు విస్తృతంగా ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, జడ్పీటీసి తరాల బలరామ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోసం చేసిన వ్యక్తికి డిపాజిట్ రాకుండా చేయాలి

**నా ప్రయాణం కోమటిరెడ్డి బ్రదర్స్‌తోనే - వేముల**

**నార్కట్‌పల్లి, నవంబర్ 2 (ప్రభాతవార్త)**

మన నాయకులు చెప్పిన విధంగా మోసం చేసిన వ్యక్తికి డిపాజిట్లు కూడా రాకుండా చేయాలని , మన జిల్లాలో కోమటిరెడ్డి బ్రదర్స్ వైబ్రేషన్ ఏ విధంగా ఉంటుందో చూపించాలని నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం అన్నారు.గురువారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని శబరి గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు.ప్రతి బూత్‌నుండి కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఒక నుండి తన ప్రయాణం కోమటిరెడ్డి సోదరులతోనే అని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరుగ్యారంటీలను అమలు చేస్తుందనే విషయాని ప్రతీ ఒక్కరికీ అర్థమయ్యేలా చూడాలని, నియోజకవర్గంలో బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టును పూర్తి స్థాయిలో నిర్మిస్తే 62 వేల ఎకరాలకు నీరు అందించగల సామర్థ్యం ఉన్నప్పటికీ ఈ పనిని ఎంతో నెమ్మదిగా చేపడుతున్నారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిత్యం ప్రజలకోసమే తమ బ్రతుకులను అంకితం చేసిన కోమటిరెడ్డి సోదరుల సహకారంతో ము ఐదు దానినే పూర్తి చేస్తామని ఆయన అన్నారు.కొత్త పాత తేడా లేకుండా ప్రతి ఒక్కరినీ కాపాడుకుంటూ పోటీ చేసేది మీరే అనుకుని అండగా నిలబడాలని ఆయన పిలుపునిచ్చారు.28 రోజులు కష్టపడి ఐదు సంవత్సరాల అభివృద్ధిని మన సొంతం చేసుకునే విధంగా కృషి చేయాలని కోరారు.అనంతరం మండలంలోని చిన్నతుమ్మలగూడెం, ఏనుగులదోరి, ఔరవాణి, బెండలపహాడ్ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులను ఆయన పార్టీ కండువాలను కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు , కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు పార్టీ గెలుపుకు కృషి చేస్తామని ముక్తకంఠంతో అన్నారు.

## ప్రభుత్వ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

**-ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందాయి**

**-గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి**

**మోటకొండూర్,నవంబర్ 02, (ప్రభాతవార్త) :**

ప్రభుత్వ పథకాలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని, ఆలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలిపిస్తుందని ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి అన్నారు. ఆమె గురువారం మండలంలోని ఆరేగూడెం, గిర బోయినగూడెం, మేడికుంటపల్లి, దిలావర్‌పూర్, ఇక్కుర్తి, మాటూర్, అమ్మన బోలు, పెద్దబాయి, శాఖంపల్లి, అబిద్‌నగర్, నిమ్మతోటబాయ్, హన్మాన్‌నగర్ తదితర గ్రామాలలో గడపగడపకు ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. కేసీఆర్ సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో లేవని, ఒక్క తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మదర్ డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, జిల్లా నాయకులు కల్లూరి రామ్‌చంద్రారెడ్డి పాల్గొన్నారు.

# పొంగులేటి మాధురి విస్తృత ఎన్నికల ప్రచారం





*నేలకొండపల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త:* పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ శ్రీనివాసరెడ్డి సతీమణి పొంగులేటి మాధురి గురువారం కొరట్లగూడెం గ్రామం నందు గడప గడపకు కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంను విస్తృతంగా నిర్వహించారు. ఇంటింటికి ఆమె వెళ్ళి కాంగ్రెస్ మ్యానిఫెస్టో లోని ఆరు గ్యారెంటీలను వివరిస్తూ ఓటర్‌లను ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాధురి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం వస్తేనే రైతులు, కూలీలు, కార్మికులు, అన్ని వర్గాల ప్రజానీకానికి సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందుతాయని ఆమె చెప్పారు. ప్రతి ఒక్కరికి శీనన్నగా ప్రజల మనసులను గెల్చుకున్న మీా పొంగులేటి శీనన్నను నిండు మనస్సుతో ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, గ్రామ సర్పంచ్ బచ్చలకూరి జ్యోతి, మండల కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, వెన్నపూసల సీతారాములు, చెరువు స్వర్ణ, కొడాలి గోవిందరావు, మైసా శంకర్, మామిడి వెంకన్న, కొమ్మూరి నరేష్, వేగినాటి లక్ష్మీనర్సయ్య, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజనీ, చిలకల సీతారావమ్మ, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గెలుపును కోరుతూ శ్రీనివాసరెడ్డి కుమారుడు పొంగులేటి హర్షరెడ్డి గురువారం కొంగర, కట్టుకాసారం గ్రామాలలో గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల పధకాలను ఆయన ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారం చేసారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు చిత్తూరు అచ్చయ్య, మల్లంపూడి పాపారావు, చిత్తూరి లక్ష్మీనారాయణ, కందుల నాగరాజు, గణేష్, నర్సింహరావు, ఉపేందర్, యాకూబ్, సైదులు, చిన్నపుల్లయ్య, ఏటుకూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు కోటపై కాంగ్రెస్ జెండా

### -అధైర్యపడకండి అండగా ఉంటా-తెల్దారుపల్లిలో పొంగులేటికి అపూర్వ స్వాగతం-కాంగ్రెస్‌లో భారీగా చేరికలు





*ఖమ్మం రూరల్, ప్రభాతవార్త*

కమ్యూనిస్టు కోటపై కాంగ్రెస్ జెండా ఎగుర వేస్తామని కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తెల్దారుపల్లిలో పొంగులేటి గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ గ్రామంలో ప్రజలు పొంగులేటికి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరూ అధైర్యపడ వద్దని, అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. కీర్తిశేషులు తమ్మినేని కృష్ణయ్య ఆశయాలను నెరవేద్దామని అన్నారు. ఆయన ఆత్మ శాంతించాలంటే హస్తం గుర్తుకు ఓటు వేయాలన్నారు. ప్రజల గుండెల్లో శీనన్నగా మీ ముందుకు వచ్చానని అన్నారు. ఎంతోమంది యువకుల బలిదానం ఫలితంగా తెలంగాణ రాష్ట్రం వచ్చిందన్నారు. నీళ్ళు, నిధులు, నియమాకాలు లక్ష్యంగా తెలంగాణను సోనియమ్మ మనకు ఇచ్చిందన్నారు. చెప్పిన మాట చెప్పకుండా టక్కుటమారా మాటలు చెప్పి కేసిఆర్ రెండుసార్లు అధికారంలోకి వచ్చిండని అన్నారు. 5,5 లక్షల కోట్ల అప్పుల తెలంగాణాగా మార్చాడని అన్నారు. కేసిఆర్ కుటుంబానికి లక్షల కోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు. మేడిగడ్డ పిల్లర్లు కుంగిపోయి సరస్వతి బ్యారేజీకి బుంగలు పడి లక్షల కోట్లు నీటి పాలవుతున్నాయన్నారు. ఎంతో అవినీతి జరిగినా బిజెపి ఎందుకు నోరు మెదపడం లేదన్నారు. కల్వకుంట్ల కుటుంబంలో నలుగురికి ఉద్యోగాలొస్తే నిరుద్యోగులకు ఉద్యోగాలెక్కడ అని ప్రశ్నించారు. డబ్బులకు కక్కుర్తిపడి పేపర్లు లీక్‌చేసి విద్యార్థులను రోడ్డున పడేశారని అన్నారు. దోచుకున్న లక్షల కోట్లతో మళ్లీ గెలవాలని కేసిఆర్ ప్రయత్నిస్తున్నాడని అన్నారు. ఇక్కడి ఎమ్మెల్యే కూడా డబ్బు సంచులతో వస్తున్నారని, డబ్బులు తీసుకోండి.. అవి మీ సొమ్ము అని, కాని హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను వెంటనే అమలు చేస్తామని చెప్పారు. డిసెంబర్ 3న ఎమ్మెల్యేగా మీ ఆశీర్వాదం కోసం మళ్లీ వస్తానని అన్నారు.

# పోలింగ్ రోజు డ్యూటిలో ఉండే ప్రతి ఒక్కరికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలి

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ ప్రభాతవార్త:** పోలింగ్ రోజున విధులలో ఉండి ఓటు హక్కును వినియోగించుకోలేని వారందరికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు 2023 కొరకు ఏర్పాటు చేసిన వివిధ విభాగాల నోడల్ అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు 2023 పోలింగ్ రోజున విధులలో ఉండి ఓటు హక్కును వినియోగించుకోలేని వారందరికీ పోస్టల్ బ్యాలేట్ ఫారం 12డి అందించాలని సంబంధిత విభాగాల నోడల్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా విధులలో ఉండే వారి వివరాలను సంబంధిత శాఖల అధికారుల ద్వారా స్వీకరించి రిటర్నింగ్ అధికారులకు సమర్పించాలని సూచించారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను గోప్యంగా ఉంచాలని, ఓటు వివరాల కొరకు వచ్చే ఫిర్యాదు దారులకు సహకరించాలని సూచించారు. ఓటు శాతం తక్కువగా ఉన్నట్లు గుర్తించిన పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటు శాతాన్ని పెంచేలా కార్యక్రమాల కార్యచరణను రూపొందించాలన్నారు. చెక్ పోస్టులలో పట్టుబడే వాటి వివరాలను ఆయా రిటర్నింగ్ అధికారులకు ముందుగా తెలియజేయాలని, ఆర్వోలు మానిటరింగ్ విభాగాలకు సమాచారన్ని అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి, మానకొండూర్, కరీంనగర్, హుజురాబాద్‌ల ఆర్వోలు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, కె.మహేశ్వర్, రాజులు, జిల్లా రెవెన్యూ అధికారి పవన్ కుమార్, ఏసీపీ అడ్మిణ్ లక్ష్మీ నారాయణ, వివిధ విభాగాల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## మాదాపూర్‌లో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

***తుర్కపల్లి ప్రభాతవార్త:*** మాదాపూర్ గ్రామంలో గురువారం మండల టిఆర్ఎస్ తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో గురువారం మండల టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వీ నిఖిల్ ఆధ్వర్యంలో ఇంటింటికి బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..టిఆర్ఎస్ పార్టీకి అందిస్తున్న సంక్షేమ పథాకాలను గడపగడపకు వివరించారు. బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గొంగిడి సునీత మహేందర్రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీతరాజు, ఏఎంసీ డైరెక్టర్ వెంకటేష్, గంధం నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు గట్టి ఝులక్

### - బిఎస్‌పిలో చేరిన పెద్దపల్లి కీలక రాజకీయ నేతలు



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి నియోజక వర్గంలో కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు గట్టి ఝులక్ తగిలింది. పెద్దపల్లిలో కీలక రాజకీయ నేతలు కొందరు బిఎస్‌పి తీర్థం పుచ్చుకున్నారు. బిఎస్‌పి రాష్ట్ర కార్యాలయంలో పార్టీ పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష ఆధ్వర్యంలో వారు బిఎస్‌పిలో చేరారు. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి మండల మాజీ జడ్పిటిసి ఈర్ల కొమురయ్య, ప్రస్తుత పెద్దపల్లి జడ్పిటిసి బండారి రామ్మూర్తి, పెద్దపల్లి కౌన్సెలర్ పోతాని పురుషోత్తం, సుల్తానాబాద్ జడ్పిటిసిగా పోటీ చేసిన ఆరెపల్లి మధు, జూలపల్లి గ్రామ మాజీ ఎంపిటిసి ఒగ్గు మల్లేశం, వడకాపూర్ గ్రామ 1వ వార్డు మెంబర్ జెట్టి కుమార్, ర్యాకల్ దేవ్‌పల్లి గ్రామ ప్రస్తుత వార్డు మెంబర్లు, 1వ వార్డు గరికాటి లక్ష్మి, 2వ వార్డు పూసల శంకరమ్మ, జూలపల్లి గ్రామ 6వ వార్డు మెంబర్ ఒప్పనపల్లి లక్ష్మి, వివిధ గ్రామాల వార్డు మెంబర్లు, మాజీ వార్డు మెంబర్లు, పలువురు నేతలు చేరగా, బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అగ్రవర్ణాల పార్టీల దోపిడీ జెండాలు మోయలేక, నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది బిఎస్‌పిని ఆదరిస్తున్నారని అన్నారు. గడిలో ఉండి బానిసల్లా బతకడం కన్నా గుడిసెలో ఉండి రాజులాగా బతకడం మేలని అన్నారు. బిఎస్‌పి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉషను భారీ మెజారిటీతో గెలిపించి, పెద్దపల్లి నుంచి అసెంబ్లీకి పంపించాల్సిన బాధ్యత పెద్దపల్లి వాసులందరిపై ఉందని అన్నారు. కార్యక్రమంలో బిఎస్‌పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి హనుమయ్య, బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష, అసెంబ్లీ మహిళా కో కన్వీనర్ దేశబోయిన అఖిల, సుల్తానాబాద్ మండల కోశాధికారి అల్లేపు చంద్రశేఖర్, ఓదెల మండల బిఎస్‌పి నాయకులు మాచర్ల నవీన్, మాటూరి రవి తదితరులున్నారు.

### రాజన్నను దర్శించుకున్న హనుమాన్ దీక్షా పీఠాధిపతి

# శ్రీశ్రీశ్రీ దుర్గాప్రసాద్ స్వామిజీ



**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ రాజన్న క్షేత్రంను హనుమాన్ దీక్షా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ దుర్గాప్రసాద్ స్వామిజీ గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి పూజలు చేసుకొని, అద్దాల మండపంలో స్వామివారి కండువా, ప్రసాదం అందుకున్నారు. వారి వెంట ఆలయ ఏఈవో బ్రాహ్మణగారి శ్రీనివాస్, పర్యవేక్షకులు గోలి శ్రీనివాస్, సిరిగిరి శ్రీరాములు శ్రీనివాస్ రెడ్డి, ఆలయ అర్చకులు అప్పల బీమన్న, ఉన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలి

**ఎలిగేడు, ప్రభాత వార్త:** విద్యార్థులు చదువుతో పాటు వ్యాయామం క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుని రాణించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజిమిల్ ఖాన్ అన్నారు. గురువారం ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ తో కలిసి సందర్శించి కిచెన్ గార్డెన్‌ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజిమిల్ ఖాన్ మాట్లాడుతూ.... విద్యార్థులు చిన్నతనంలోనే ఒక ఆశయం పెట్టుకుని బాగా చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. శాస్త్రవేత్తలు ప్రభుత్వ ఉన్నత స్థానాల్లో ఉన్నవారు వ్యాపారస్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఆ స్థాయికి చేరుకున్నారని పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు. విద్యార్థులు పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యవంతంగా ఉంటేనే అనుకున్న లక్ష్యాలను సాధిస్తారని, ప్రతిరోజు వ్యాయామం, ఆటలకు సమయాన్ని కేటాయించి చదువును నిర్లక్ష్యం చేయకుండా చదువుల్లో రాణించాలని కోరారు. సుల్తాన్‌పూర్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్ ను పరిశీలించి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం పల్లె దవాఖానను పరిశీలించి రోగులకు అందుతున్న సేవలపై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు అయ్యేందుకు సిబ్బంది కృషి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాధికారి మాధవి, అకాడమి కో ఆర్డినేటర్ షేక్, ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# మనిషికి సత్ప్రవర్తనను నేర్పించే ఆయుధమే భగవద్గీత

## -డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త: శ్రీ నృసింహా సేవా వాహిని ఆధ్వర్యంలో పిల్లలకు ఆది నుండే ధర్మ మార్గంలో నడిచేలా విద్యతోపాటుగా ఆధ్యాత్మిక చింతనను అలవాటు చేయాలనే ఉద్దేశ్యంతో భద్రాచలం, బూర్గంపహాడ్ మండలాలలో గల వివిధ పాఠశాలల్లో భగవద్గీత పుస్తకాలను అందించి ప్రతిరోజు ఒక గంట పాటు ఆ గీతను బోధించే విధంగా శ్రీ నృసింహా సేవా వాహిని ఏర్పాటు చేస్తున్నదని ఆ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ.. నేడు సమాజంలో పిల్లలు చిన్న వయసులోనే వివిధ అలవాట్లకు లోనవుతున్నారని, దేశం గర్వించదగ్గ పౌరులుగా ఎదగాల్సిన చిన్నారులు ఎంతో మంది నేడు వక్రమార్గాలను ఎంచుకొని ఎన్నో అవస్థలు పడుతున్నారని, అతి కొద్ది మంది ఉన్నతులుగా



ఎదిగిన చివరికి కుటుంబంలో తల్లిదండ్రులను సైతం వృద్ధాశ్రమాలలో, అనాథ శరణాలయాల్లో ఉంచుతున్నారని అటువంటి వ్యవస్థ పోవాలంటే చిన్న నాటి నుండే పిల్లలకు విలువల గురించి, సమాజం గురించి చిన్ననాటి నుండే పిల్లల్లో బీజాలు వేసినట్లయితే రానున్న తరాలలో ఒక గొప్ప సామ్రాజ్యమే తయారవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల యాజమాన్యాలు, పచ్చిపులుసు సుబ్బారావు, లలిత కుమారి, విశ్వహిందూ పరిషత్ సురేష్ కుమార్, శివాలయం రాఘవేంద్ర ప్రసాద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మీకోసం మేమున్నాం టీం ఔదార్యం

## -అనారోగ్య బాధితులకు ఆర్థిక సహాయం



చర్ల ప్రభాతవార్త: సాలి బజారు వాస్తవ్యుడు బత్తుల సత్యం కుమారుడైన బత్తుల మనోహర్(38)కు కిడ్నీ ఇన్ఫెక్షన్ కారణంగా ఆపరేషన్ చేయాల్సి రావడం, ఇదే సమయంలో మనోహర్ భార్య సంధ్యారాని(38)కి కీళ్ల నొప్పుల చికిత్సకు చాలా ఖర్చు పెట్టాల్సిన పరిస్థితిల్లో ఈ కుటుంబం మీ కోసం మేమున్నాం టీంను ఆశ్రయించడం జరిగింది. పద్మశాలి సేవా సంఘం, మీకోసం మేమున్నాం సంస్థ సభ్యుల వితరణలతో గురువారం ఉదయం సంస్థ కార్యాలయంలో ఎస్.కే.షాజహాన్, చింతా నాగబాబుల చేతుల మీదుగా రూ.17,500 ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ.. మండలంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా, మేమున్నాం అంటూ ముందుకొస్తున్న మిత్రులందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటివరకు 103 వారాలుగా వారాంతపు అన్నదానాలు చేయడంతో పాటు, 810 సేవా కార్యక్రమాలను నిర్వహించి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దొడ్డ ప్రభుదాస్, పొనగంటి కృష్ణ, దొడ్డి తాతారావు, సూరిబాబు, రామ్మోహన్, ఎంపీఎస్ఎన్ వారి తదితరులు పాల్గొన్నారు.

# పాయం గెలుపు కోరుతూ గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త: పినపాక నియోజకవర్గం బూర్గంపహాడ్ మండలం కృష్ణసాగర్ గ్రామ పంచాయతీ పరిధిలో 217వ బూత్‌లో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల గురించి మండల కాంగ్రెస్ పార్టీ నేతలు వివరించారు. ముఖ్యంగా మహిళలకు ప్రతినెల రూ.25వేలు మీ యొక్క ఖాతాలో జమ చేయబడుతుందని, ప్రతి మహిళకి అదేవిధంగా గ్యాస్ రూ.500లకే అందించనున్నదని, మహిళలందరికీ కూడా ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం, రైతు భరోసా పేరు మీద రైతులకి 15వేలు కవులు రైతులకు రూ.12వేలు, అలాగే 200 యూనిట్లు వరకు ఉచితంగా కరెంటు, ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు ప్రతి కుటుంబానికి



రూ.5లక్షలు, విద్యా భరోసా కార్డు మీద చదువుకునే పిల్లలకు విద్యా భరోసా పథకంలో రూ.5లక్షలు అందజేస్తారని ప్రజలకు తెలియచేస్తూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకే మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాల్సింది ప్రజలకు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బూర్గంపహాడ్ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మొహ్మద్ ఖాన్, జిల్లా కార్యదర్శి చల్లా వెంకట నారాయణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ యూత్ కార్యదర్శి రహీం ఖాన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అన్వర్, మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ దివ్య, సోడే రమేష్, దారా రమాదేవి, మల్రెడ్డి దేవి, బెజ్జం రాణి, ఇర్రి మరియమ్మ, గుండి రామకృష్ణ, సోడే శ్రీను, సోడే రామకృష్ణ, కొట్టే హుస్సేన్, తాటి వాణి, తాటి సుమలత, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# బూర్గంపహాడ్ మండల ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

బూర్గంపహాడ్, ప్రభాతవార్త: మండల కేంద్రమైన బూర్గంపహాడ్‌లోని ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో బూర్గంపహాడ్ మండల ప్రింట్ మీడియా నూతన కార్యవర్గం అధ్యక్షులు తోకల మోహనరావు అధ్యక్షతన గురువారం జరిగింది. క్లబ్ సమావేశంలో కమిటీ సభ్యుల ఏకాభిప్రాయం మేరకు ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రెస్‌క్లబ్ మండల అధ్యక్షుడిగా పండగ రాములు, ప్రధాన కార్యదర్శిగా అజ్మీరా వెంకట రాములు, ఉపాధ్యక్షులుగా మందపాటి వెంకటరెడ్డి, కోశాధికారిగా జక్కిరెడ్డి మల్లారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బర్లజోష్. సలహాదారులుగా బిజ్జం వెంకట్రామిరెడ్డిచ ప్రవీణ్, కొండారెడ్డి, ప్రచార కార్యదర్శిగా వివి. చారి, సహాయ కార్యదర్శులుగా పల్లంటి రమేష్, రాములతో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు మారుడి చంద్రశేఖర్‌రెడ్డి, గోడపర్తి రాంబాబు, బండారి మహేష్, పోలిన రామకృష్ణ, తేజావత్ గాంధీ, అన్వేష్‌రాజు, దుద్దుకూరి మురళి తదితరులు పాల్గొన్నారు.




# డిగ్రీ విద్యార్థులు స్పెషల్ ట్రైనింగ్ క్లాసును సద్వినియోగం చేసుకోండి

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త : డిగ్రీ చదివే విద్యార్థుల కోసం స్పెషల్ ట్రైనింగ్ భద్రాచలం డివిజన్‌లో డిగ్రీ చదివే యువతీ, యువకుల కోసం ఇంపాక్ట్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో ఈనెల 6వ తేదీన కూనవరం రోడ్డులోని శ్రీ వీరభద్ర ఫంక్షన్ హాలులో ఒకరోజు స్పెషల్ క్లాసులు నిర్వహిస్తున్నట్లు ఇంపాక్ట్ క్లబ్ ఆఫ్ భద్రాద్రి పౌండేషన్ డైరెక్టర్ ఇంటూరి భాస్కర్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంపాక్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గంపా నాగేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. ఆదిగురు, డా. ఆదినారాయణ రెడ్డి తదితరులు యువతీ, యువకులకు కీ పాయింట్లపై అవగాహనపై కల్పించనున్నారని, గోల్ సెట్టింగ్, పబ్లిక్ స్పీకింగ్, కమూనికేషన్ స్కిల్స్, మైమోరీ టెక్నిక్స్, మోటైల్ అడిక్షన్, హాబిట్ ఫార్మేషన్, ట్రైన్ మేనేజ్మెంట్ వంటి అంశాలపై ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4.30గంటల వరకు క్లాస్‌లు చెబుతారని, వచ్చిన వారికి భోజన సదుపాయం కల్పిస్తున్నట్లు ఆ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 6వ తేదీన నిర్వహించే ఈ స్పెషల్ క్లాసులను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

# విద్యుత్ అంతరాయం లేకుండా అందించాలి

రఘునాథపల్లి, నవంబరు 2 ప్రభాతవార్త : అందరూ కలిసి సమన్వయంతో పనిచేసి విద్యుత్‌ను అంతరాయం లేకుండా ప్రజలకు నిరంతరాయంగా అందించేందుకు కృషి చేయాలని ఎస్ఈ వేణుమాధవ్ అన్నారు. గురువారం రఘునాథపల్లి సబ్‌డివిజన్ పరిధిలో సీఎండి గోపాలరావు ఆదేశాల మేరకు విద్యుత్ ఉద్యోగుతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు విద్యుత్ నిరంతరాయంగా అందించేందుకు ఉద్యోగులు పరస్పరం సహకారంతో పనిచేయాలని అన్నారు. విద్యుత్ ఉద్యోగుల కృషి ఫలితంగా ట్రాన్స్‌ఫార్మర్ల ఫెయిల్యూర్స్ తగ్గాయని అన్నారు. విద్యుత్ బకాయిలు సకాలంలో వసూలు చేసి సంస్థ అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు.

# రైతులకు గాలికి వదిలేసిన రాష్ట్ర ప్రభుత్వం

## -పంటలు ఎండిపోతున్నా పట్టించుకోరా ..?

## -సీపీయం పార్టీ నాయకుడు మచ్చా వెంకటేశ్వర్లు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : తీవ్ర వర్షాభావం వల్ల రైతులు పండిస్తున్న వరి, పత్తి చేనులు ఎండిపోతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వంరైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై పట్టించుకోవడం సీపీయం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. దుమ్ముగూడెం మండలంలోని బండారుగూడెం, రామకృష్ణాపురం, తూరుబాక తమతమ గ్రామాల పరిధిలో ఎండిపోతున్న పటపొలాలను సీపీయం పార్టీ నాయకులు గురువారం సంద్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. చర్ల మండలంలోని తాలిపేరు ఎడమ ప్రధాన కాలువ ఇటీవల గండిపడి సాగునీరు వృధాగా పోయిందని, దాని మరమ్మత్తులు చేపట్టడంలో ప్రభుత్వం అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆయకట్టు చివరి భూములైన దుమ్ముగూడెం మండలంలో నీరందక పంటలు ఎండిపోతున్నాయని ఆయన అన్నారు. పంట పొలాలకు అప్పులు చేసి పెట్టుబడి పెట్టిన రైతాంగం పంటలు ఎండిపోతుండడంతో అప్పులు ఊబిలోకి వెళ్ళిపోతున్నారని, ప్రభుత్వం దీనిపై సర్వే నిర్వహించి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు పంట నష్టపరిహారాన్ని అందించాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఇంత వరకు ఏ ఒక్క గ్రామాన్ని సందర్శించలేదని, రైతులను పరామర్శించలేదని ఆయన దుయ్యబట్టారు. రైతులకు ఎకరానికి రూ.30వేల పంట నష్టం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని అధికారుల దృష్టికి సమస్యలను తీసుకుని వెళ్లే చరిత్ర సీపీయం పార్టీదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నియోజకవర్గ కో.కన్వీనర్ కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, బత్తుల వెంకటేశ్వర్లు, మల్లారెడ్డి, అంబడి శ్రీనివాసరెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

# రైతు శిక్షణా కార్యక్రమాలు

బోనకల్, నవంబర్ 02 (ప్రభాతవార్త

మండల పరిధిలోని బోనకల్, రావినూతల, ముష్టికుంట్ల, గోవిందాపురం (ఎల్), కలకోట, చిన్నబీరవల్లి గ్రామాల్లో వ్యవసాయాధికారిణి సర్వసుద్ధి సరిత క్షేత్రస్థాయిలో గురువారం రైతు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. సూడోమోనాస్ ఫ్లోరోసెన్స్ (బ్యాక్టీరియా)తో వరివిత్తన శుద్ధి చేయడం ద్వారా నేల మరియు విత్తనం ద్వారా సంక్రమించే తెగుళ్లను నివారించవచ్చన్నారు. 8 గ్రాముల పొడిమందును 10 మి.లీ నీటిలో కలిపి ఒకకిలో విత్తనాలకు పట్టించాలని, ఆ తర్వాత 24 గంటలు నిల్వ చేసి నేలలో తగు తేమ ఉన్నపుడు విత్తుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. వరిలో ఆకు



ఎండుతెగులు, పాము పొడ తెగులు, అగ్గితెగులు, పొట్ట కుళ్ల తెగుళ్లను నివారిస్తుంటారు. యాసంగి వరి నారుమడిలో కార్బో ఫ్యూరాన్ 3జి గుళికలను 800 గ్రాములు నారు తీయడానికి 7 రోజుల ముందు ఇసుకలో కలిపి పలుచగా నీరు నిల్ల చేసి చల్లుకోవాలన్నారు. ఈ విధంగా చేయడం వల్ల



కాండం తొలిచే పురుగు ఉధృతిని తగ్గించవచ్చన్నారు. నారుమడిలో జింక్ ధాతులోప నివారణకు 2 గ్రాముల జింక్ సల్ఫేట్ ద్రావణాన్ని లీటర్ నీటితో కలిపి పిచికారి చేయాలన్నారు. అదేవిధంగా ఇనుప ధాతువు లోప నివారణకు 5 గ్రాముల అన్నబేధి మరియు నిమ్మ ఉప్పు 1 గ్రాము లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, ఎర్రగుంట సాధన, ధారగాని కల్యాణి, మరీదు త్రివేణి, పండగ అనూష, మురికిపూడి తేజ, నాగినేని నాగసాయి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీవైపు పరుగులు తీస్తున్న ప్రజాప్రతినిధులు,

వలిగొండ ప్రభాతవార్త:

హస్తం పార్టీ వైపు ప్రజాప్రతినిధులు, ప్రజలు బీఆర్ఎస్ పార్టీపై విరక్తి చెంది పరుగుల తీస్తూ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారని భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఆయన నివాసంలో భువనగిరి 32 వార్డు కౌన్సిలర్ నరాల జంగయ్య తన అనుచరులతో డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కుంభం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అదేవిధంగా వలిగొండ పద్మశాలి సంఘం నాయకులు, సంఘ సభ్యులు, పద్మశాలీలు సుమారు 100 మంది కాంగ్రెస్ పార్టీలో తీర్థం పుచ్చుకున్నారు. వైస్ ఎంపీపీ బొతరాజు ఉమ బాలనర్సింహ, బీఆర్ఎస్‌ను వీడి కుంభం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అబద్దాల హామీలు నమ్మక కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే ఇచ్చిన 6 హామీలను వెంటనే అమలు పరుస్తామని అన్నారు. భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు కాంగ్రెస్ గెలుపుకై విస్తృతంగా ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఒక్కసారి నాకు అవకాశం కల్పిస్తే భువనగిరిని ఏ విధంగా అభివృద్ధి చేస్తానో అని అన్నారు. పట్టణంలో 1వ వార్డు మెంబర్ ఎక్కలదేవి ప్రమీల బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి తన అనుచరులతో కుంభం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, మాజీ సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్, ఎంపీపీ నూతి రమేష్ రాజు, బత్తిని సహదేవ్, లింగయ్య, ఎమ్మె మల్లేశం, రాపోలు శ్రీనివాస్, కాసుల వెంకన్న, కొండూరు సాయి, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో లబ్ధి కోసమే బీసీల జపం

**-బీసీల పట్ల ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే బీసీ కులగణన చేపట్టాలి**

మోత్కూరు, ప్రభాతవార్త:

ఎన్నికల లబ్ధి కోసమే అధికారంలో ఉన్న ప్రభుత్వాలు బీసీల జపం చేస్తున్నాయని, బీసీల పట్ల ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైన బీసీల కులగణన లెక్కలు తేల్చాలని, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రకటన ద్వారా ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మోత్కూరులో పత్రిక ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ.. అరుదైన పక్షి, జంతు జాతులను రక్షించేందుకు వాటి లెక్కలు తీస్తున్న ప్రభుత్వాలు, దేశ జనాభాలో సగం కన్న ఎక్కువగా ఉన్న బీసీ జనాభా లెక్కలు తీయడానికి ప్రభుత్వాలు ఎందుకు వెనుకాడుతున్నాయని ప్రశ్నించారు. దేశంలో బీసీ జనాభా ఎంత ఉందో తెలుసుకునేందుకు నేటికీ బ్రిటిష్ పాలకులు చేపట్టిన జనాభా లెక్కలనే ప్రామాణికంగా కొనసాగిస్తున్నారని అన్నారు. ఫలితంగా సామాజికంగా, ఆర్థికంగా, వెనకబడిన బీసీ వర్గాలు నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2014లో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలను బయట పెట్టాలని, అప్పుడే సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో బీసీలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జెల్ల నాందేవ్, వడ్డేపల్లి లక్ష్మణ్, జెల్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్ కరాటే పోటీలకు ఎంపిక

మోత్కూర్, ప్రభాతవార్త:

67వ ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి పాఠశాలల కరాటే పోటీలు నవంబర్ 1వ తేదీన నల్లగొండ ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు. ఈ పోటీలను నల్లగొండ జిల్లా డీఈఓ బి.బిక్షపతి ప్రారంభించారు. ఈ పోటీలకు మోత్కూర్ పట్టణానికి చెందిన 17 సంవత్సరాల లోపు బాలికల విభాగం 52 కేజీల విభాగంలో కనుక సిరి చందన ప్రథమ స్థానం సాధించింది. అలాగే 19 సంవత్సరాలలోపు బాలుర విభాగంలో 71 కేజీల విభాగంలో గవర్నమెంట్ జూనియర్ కాలేజీ విద్యార్థి ఊరమ్మగిరి ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు ఎంపికయ్యారని సీనియర్ కరాటే మాస్టర్ అన్నెపు వెంకట్ తెలిపారు. రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో గెలుపొందిన విద్యార్థులను జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రెటరీ వాసుదేవరావు, కే.నర్సిరెడ్డి, ఇందిరా అభినందించారు.

## అక్రమ మత్తు పదార్థాల నిల్వలపై వెరిటయాప్ ద్వారా సమాచారం ఇవ్వండి

మోత్కూరు: అబ్కారి శాఖ ఆధ్వర్యంలో కల్తీ మద్యాన్ని గుర్తించుటకు వెరిట్ యాప్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించుటకు, అక్రమ మద్యం గుడుంబా, గంజాయి, ఇతర మత్తు పదార్థాల గురించి ఫిర్యాదు చేయుటకు టోల్ ఫ్రీ నెంబ.18004252523కు ఫిర్యాదు చేయాలన్నారు.

## అవకాశవాదులను, బీజేపీని ఓడించండి

**-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ**

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

రాజకీయాలలో ప్రజలను మోసం చేస్తూ, మభ్యపెడుతూ భారాలు మోపుతున్న ప్రజల ఐక్యతను దెబ్బతీస్తున్న అవకాశవాదులను, బీజేపీని ఓడించి సిపిఎం, వామపక్ష, లౌకిక, సామాజిక శక్తులను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక కోదండరామిరెడ్డి కమిటీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రరెడ్డి అధ్యక్షతన జరిగగా ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా నర్సింహ్మ పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్రంలో కేసీఆర్ 10 సంవత్సరాల పాలనలో అనేక వాగ్దానాలు చేసి, వాటిని అమలు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు.

ప్రజలందరూ ఆలోచించి ఈ ఎన్నికల్లో సీపిఎం, లౌకిక శక్తులను గెలిపించాలని నర్సింహ్మ కోరారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు గూడూరు బుచ్చిరెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మధు, నెల్లికంటి జంగయ్య, కోట రమేష్, బొడ్డ కిషన్, కలుకూరి బిక్షపతి, పత్తి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.




## మద్యం దుకాణాల తనిఖీ



ఎర్రుపాలెం,నవంబర్ 2, ప్రభాతవార్త :

మండలం లోని మీనవోలులో మంజీర మద్యం షాపులో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మద్యం షాపులలో మద్యం అమ్మకాలు లైసెన్స్ రూల్స్ ప్రకారం చేయాలని తెలిపారు లేనిచో కఠిన చర్యలు తీసుకొనగలమని తెలిపారు అదే విధంగా తెలంగాణా మరియు ఆంధ్ర రాష్ట్ర సరిహద్దుల్లోని ఎర్రుపాలెం మండల పరిధిలో గల రాజుపాలెం సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద మరియు బోనకల్ మండల సరిహద్దు చెక్ పోస్టులలో తనిఖీ నిర్వహించారు. అదే విధంగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అక్రమ మద్యం అమ్మకాలు, నాల్ల బెల్లం, పటిక, గంజాయి రవాణా సంబంధిత ఎక్సైజ్ నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా మధిర ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎం ప్రసాద్ కు తగు సూచనలు చేశారు. అదే విధంగా ఈ తనిఖీలలో ఎర్రుపాలెం పోలీస్ సివిల్ యస్. ఐ సురేష్ కూడా పాల్గొన్నారు మరియు ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్ మరియు శార్వాణీ, సిబ్బంది సిహెచ్ గోపి షేక్ రియాజ్ షేక్ ముస్తఫా పాల్గొన్నారు.

## నారాయణరెడ్డికి కవిత నివాళి

ఎర్రుపాలెం,నవంబర్ 2, ప్రభాతవార్త :



మండలంలో బనిగండ్లపాడు గ్రామంలో శీలం రామిరెడ్డి మరియు మీనవోలు గ్రామంలో యారమాల నారాయణ రెడ్డి దశదినకర్మ కు హాజరైన ఎర్రుపాలెం జడ్పీటిసి శీలం కవిత, భీమవరం ఎంపీటీసీ సంక్రాంతి కృష్ణారావు, ములుగుమాడు సహకార సంఘ అధ్యక్షులు శెట్టిపల్లి మదన్ రెడ్డి, భీమవరం బిఆర్ఎస్ నాయకులు క్రిష్టిపాటి పుల్లారెడ్డి, మాదాల వెంకటేశ్వరరావు, గొల్లపూడి లెనిన్ మరియు నరేష్ హాజరై వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## బోనకల్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



బోనకల్, నవంబర్ 02, ప్రభాతవార్త

బోనకల్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని మధిర నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని గురువారం ప్రారంభించారు. భట్టి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలన్నారు. మూడుసార్లు భట్టి విక్రమార్క గెలుపుతో కీలకపాత్ర పోషించిన ఆమె ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. భట్టిని గెలిపిస్తే మంత్రి వర్గంలో ప్రథమ స్థానంలో ఉంటాడని, మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తారని అన్నారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని కాంగ్రెస్ ప్రవేశ పెట్టే ఆరు గ్యారంటీ పథకాలు ప్రజలను ఆకట్టుకుంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, . వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సూరంశెట్టి కిశోర్, జానకీపురం సర్పంచ్ వెంకటేశ్వర్లు, చేబ్రోలు వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు మారుపల్లి ప్రేమ్‌కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ తనిఖీచేసిన జిల్లా ఎన్నికల అధికారి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



జనగామ జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం) గోడౌన్‌ను నెలవారి సాధారణ తనిఖీల్లో భాగంగా గురువారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, సహాయ ఎన్నికల అధికారిణి సుహాసిని, జనగామ రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణ లతో కలిసి తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెలా సాధారణ తనిఖీల్లో భాగంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేయడం జరిగిందన్నారు. గోడౌన్ ప్రాంగణంలో సీసీటీవీ కెమెరాల పనితీరు, ఫైర్, విద్యుత్ తదితర సౌకర్యాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట ఎన్నికల విభాగం తహసీల్దార్ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో రవీందర్, జనగామ తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

**- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి**

**బీఆర్ఎస్,బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిక**

*జనగామ టౌన్, నవంబరు 2 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్రం పేరుతో ప్రాజెక్టు పేరుతో కేసీఆర్ పూర్తిగా దోచుకున్నాడని, రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జనగామ మండలం ఓబుల్‌కేశ్వాపూర్ గ్రామం నుంచి వివిధ పార్టీల నుంచి గురువారం అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరగా జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా జనగామ మండలం శామీర్‌పేట గ్రామ మాజీ వార్డుసభ్యుడు, బీఆర్ఎస్ మాజీ యూత్ ప్రెసిడెంట్ ఆవుల మహేష్‌యాదవ్ బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు బీఆర్ఎస్ పార్టీ పాలనపై విసుగు చెందారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అభివృద్ధి చెందుతుందని పూర్తి నమ్మకంతో ఉన్నారని అన్నారు. తెలంగాణ ప్రజలు భాగుకోసం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం పేరుతో ప్రాజెక్టు పేరుతో పూర్తిగా దోచుకున్నాడని అన్నారు. రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తంచేశారు. పార్టీలో చేరిన వారిలో బైరగోని సతీష్, సవిడబోయిన శ్యాం, తెలు ఉదయ్, దూసరి ఉదయ్‌సాగర్, జిగిరి మహిపాల్, బీమగాని సాగర్, కావటి శ్రీనివాస్, ముస్త్యాల మహర్షి, యండి.రహీమ్, వంశీ, జేరిపోతుల అక్షయ్‌కుమార్, కోమల్ల నాగార్జున, ముక్కిసూర్యప్రకాష్, మంతపురి రాకేష్, తుర్కపల్లి అరుణ్‌కుమార్, కొమ్ము వికాస్, గందు రాకేష్, పిన్నింటి ప్రసాద్, యండి.అబ్దుల్ కరీం, యండి.బాబా, ముస్త్యాల కిరణ్, వార్డుసభ్యులు, ముక్క శ్రావణ, మందారం వేణు, తుర్కపల్లి అనిల్, మహేష్, కర్ణాకర్, రాజు, జయప్రకాస్, సాగర్, ప్రవీణ్, కృష్ణప్రసాద్ ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నర్వల నర్సింగరావు, కొత్త కరుణాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ధర్మగోవర్ధన్‌రెడ్డి, బనుక శివరాజ్‌యాదవ్, మాజీ ఎంపీటీసీ గనిపాక మహేందర్, గ్రామశాఖ అధ్యక్షులు జినుకల రాజు, ఎంపీటీసీ మెరుగు బాలరాజుగౌడ్, కట్టకృష్ణ సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బడికె కృష్ణస్వామి, జెన్నెపల్లి జనార్ధన్‌రెడ్డి, కె.మల్లారెడ్డి, ముస్త్యాల సుదర్శన్, భూపాల్‌రెడ్డి, సిహెచ్.అనిల్, కె.అంజిరెడ్డి. నక్కమల్లేశ్, రెడ్డబోయిన రమేష్, దూసరి ఉప్పలయ్య, జేరిపోతుల శంకరయ్య పాల్గొన్నారు.

## గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ఆరుగ్యారంటీల ప్రచారం

*జనగామ టౌన్, నవంబరు 2 ప్రభాతవార్త :*



జనగామ పట్టణంలోని మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను గురువారం ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా జనగామ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కోడలు కొమ్మూరి దివ్య తోపాటు జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర, జనగామ పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ వంగాల కళ్యాణి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలను వివరించారు. కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిద్దెంకి గ్రామ సర్పంచ్ సుంకరి నిర్మల, జనగామ మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కామని జయ, మునిబేగం, కుకాట్ల సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్సీసెల్ అధ్యక్షులు నల్ల శ్రీరాములు జన్మదిన వేడుకలు

*దేవరుప్పుల, నవంబరు 2 ప్రభాతవార్త :*

దేవరుప్పుల మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జనగామ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు జన్మదిన వేడుకలు దేవరుప్పుల మండల కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమక్షంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యనాయకులు బోనగిరి యాకయ్య, రసూల్, భాస్కరచారి, మురళి, సురేష్, నాగరాజు, ప్రకాష్, తిరుపతిరెడ్డి, మల్లేష్, సురేష్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## మంత్రి సమక్షంలో చెర్వుముందు తండాయువసేన యూత్ చేరిక

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*




కొడకండ్ల మండలంలోని చెర్వుముందు తండాకు చెందిన యువసేన యూత్ సభ్యులు మండలపార్టీ కార్యాలయంలో గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో పార్టీలో చేరగా వారికి మంత్రి దయాకర్‌రావు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ పార్టీలో కొత్తగా చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల ఎన్నికల ఇన్‌చార్జి భానుకిరణ్, యాకు, సుమన్, కిరణ్, రవి, సుధాకర్, సంతోష్, సంతోష్, రెడ్డి నవీన్, సుమన్, సురేష్, ఉపేందర్, కృష్ణ, గణేష్, అరుణ్, నాయకులు నెహ్రూ నాను, హన్మంతు, నరసింహ, భోజ్యా, కిషన్, కాలు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా కాంగ్రెస్ నాయకుల ప్రచారం

*బచ్చన్నపేట, నవంబరు 2 ప్రభాతవార్త :*



మండలకేంద్రంలో గురువారం జనగామ కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి మద్దతుగా ఆ పార్టీ నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చేతిగుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తిచేశారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ స్కీంలు అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లగోని బాలకిషన్‌గౌడ్, కోడూరి మహేత్మాచారి, అవదూత శ్రీనివాస్, సందెలరాములు, మిన్నలాపురం సిద్దులు, వడ్డేపల్లి వెంకట్‌రెడ్డి, కొండ సిద్దయ్య, వెంకటేష్, లక్కరు వెంకటేశ్వర్లు, సుధాకర్ పాల్గొన్నారు.

## ఆరుగ్యారంటీలు ఇస్తుంది కాంగ్రెస్

**- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర**

*చిల్పూర్, నవంబరు 2 ప్రభాతవార్త :*



కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారంటీలు ఇస్తుందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. మండలంలని శ్రీపతిపల్లి, లింగంపల్లి, కొండాపూర్, వెంకటాద్రిపేట గ్రామాలలో రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర గ్రామ ప్రజలు మాట్లాడుతూ నాయకులు ఇప్పటివరకు ఏమీ పట్టించుకోలేదని, మాకు సరైన రోడ్లు, ఇండ్లు, విద్యార్థులకు సరైన పాఠశాలకూడా సరిగా లేదని, ప్రభుత్వ ఆస్పత్రికూడా లేదని, డ్రైనేజీ వ్యవస్థను పునరుద్దరించాలని, కొమ్ముగుట్టనుంచి డబుల్‌రోడ్డు కావాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కడియం వస్తే మళ్లీ లింగంపల్లి గ్రామాలు పోయే అవకాశం ఉంటుందన్నారు. ఆనాడు కాంగ్రెస్ హయాంలో కట్టించిన ఇందిరమ్మ ఇండ్లలో ఉన్నామని తెలిపారు. అనంతరం సింగపురం ఇందిర మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలనలో నియోజకవర్గ అభివృద్ధి ఏమాత్రం జరగలేదన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ ప్రజలే నాకు రాజకీయ భిక్ష పెట్టారని గొప్పలు చెప్పుకుంటున్న కడియం శ్రీహరి తన 30ఏళ్ల రాజకీయ చరిత్రలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఉపముఖ్యమంత్రిగా, ఎంపీగా, ఎమ్మెల్సీ గా ఉన్నత పదవులు పొంది నియోజకవర్గాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్‌పార్టీ చేయి గుర్తుకు ఓటువేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు పోలవేణి నరేష్, మండల నియోజకవర్గ ఇన్‌చార్జి కేసిరెడ్డి లక్ష్మణ్‌రెడ్డి, గద్దమీది సురేష్, కందకోల్ బాలరాజు, వెంకటేశ్, కేసిరెడ్డి కర్ణాకర్‌రెడ్డి, చంద్రమౌళి, బైరి సత్యనారాయణ, నరేందర్, నీల కర్ణాకర్, వెంకటయ్య, నాగరాజు, బాపురాజు జిల్లానాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఈ గడ్డమీద పుట్టిన మీ బిడ్డను ఆశీర్వదించండి

**- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్**

*కొత్తగూడెం, నవంబర్ 2 - ప్రభాతవార్త:*



ఎన్నికలు వచ్చినప్పుడల్లా బయటి నుంచి ఎంతో మంది వచ్చి మాయమాటలు చెప్తుంటారు... కానీ వారి మాటలకు మోసపోవద్దని ఈ గడ్డ మీద పుట్టిన మీ బిడ్డ కామేష్‌ని ఆశీర్వదించి నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే అవకాశాం కల్పించాలని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ ఓటర్లను కోరారు. గురువారం మన కొత్తగూడెం - మన కామేష్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 13, 14 , 15 వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 20 సంవత్సరాలుగా కొత్తగూడెం నియోజకవర్గం ఏ మాత్రం అభివృద్ధి చెందలేదని, ఎవరు గెలిచినా ప్రజల కనీస సమస్యలు ష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. 20 ఏళ్లగా ముగ్గురు ఎమ్మెల్యేలు మారినా కిన్నెరసాని మంచినీటి సమస్య , రైల్వే అండర్‌బ్రిడ్జి సమస్య పదేళ్ల క్రితం ప్రారంభమైన జాతీయ రహదారి పనులు నేటికీ పూర్తి కాలేదని, 15సంవత్సరాలుగా బైపాస్ రోడ్డు శంకుస్థాపన నోచుకోలేదని అన్నారు. ఎవరు గెలిచినా యువత ఉపాధి కోసం ఒక్క కొత్త పరిశ్రమ తీసుకురాలేదని విమర్శించారు. ఈ గడ్డలో పుట్టిన బిడ్డగా ప్రతీ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై పోరాడుతున్న తనను ఆదరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, సాయి, గుడివాడ రాజేందర్, లీలా, కోమలి పాల్గొన్నారు.




## అర్హులైన వారందరికీ డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇస్తాం

*చుంచుపల్లి, నవంబర్ 2 - ప్రభాతవార్త:*



మండలంలోని త్రీ ఇంక్లైన్ పంచాయతీలో అర్హులైన వారందరికీ డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇస్తామని సర్పంచ్ ఆంగోత్ మోతి అన్నారు. గురువారం అనధికారికంగా డబుల్‌బెడ్‌రూం ఇళ్లను ఆక్రమించుకొని ఉంటున్న వారిని సర్పంచ్‌తో పాటు అధికారులు దగ్గరుండి ఖాళీ చేయించారు. డిసెంబర్ నెలలో గ్రామసభ ద్వారా లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని, ఎవరై ఆందోళన చెందవద్దని అన్నారు. పంచాయతీ సెక్రటరీ పాషా, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మంగ్యా, ఉప సర్పంచ్ ఈశ్వర్‌లు ఉన్నారు.

## నియోజకవర్గంలో యధేచ్ఛగా ఎన్నికల కోడ్ ఉల్లంఘన

*పాల్వంచ, నవంబర్ 2 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం నియోజకవర్గంలో యధేచ్ఛగా ఎన్నికల కోడ్ ఉల్లంగిస్తున్నారని పాల్వంచ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల రంగారావు అన్నారు. పాల్వంచ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలో అధికార పాఈర్ట ఒత్తిడితో ప్రభుత్వ ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్, అంగన్‌వాడీ, ఆశాలు తీవ్ర ఒత్తిడికి గురి చేసి దళితబంధు, బీసీ బంధు, పెన్షన్, కల్యాణలక్ష్మి మొదలైన లబ్దిదారులు, ధరఖాస్తు దారుల వద్దకు వెళ్లి మీకు దళితబంధు, బీసీ బంధు వచ్చిందని మభ్యపెడుతూ అధికార పార్టీ ఎన్నికల ప్రచారానికి వినియోగించుకుంటున్నారని అన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ బెల్టు షాపులు 24 గంటలు యదావిధిగా నడుస్తున్నాయని, అధికార పార్టీ ప్రచార వాహనాలు జాతీయ రహదారులపై ఆపి ప్రచారం చేస్తూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిసూనత ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, మున్సిపాలిటీ, పంచాయతీరాజ్ విభాగాల ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినా తర్వాత కూడా కొతనత పనులు ప్రారంభించి సెలవుదినాలు, రాత్రులు కూడా పనులు చేస్తున్నారని అన్నారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందించాలన్నారు. ఈ సమావేశంలో కొండం వెంకన్నగౌడ్, చారీ, కట్టా సోమయ్య, పెంకి శ్రీనివాసరావు, బత్తుల వెంకటేశ్వరరావు, చంద్రగిరి సత్యనారాయణ, మధు, అప్పారావు, సాంబయ్య, బాబు, దేవీలాల్ పాల్గొన్నారు.

## కరువు మండలంగా ప్రకటించాలి

*ములకలపల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త :*



ములకల పల్లి మండలా న్ని కరువు మండలంగా ప్రకటిం చాలని సీపీఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు డిమాండ్ చేశారు. గురువారం మండలంలో పలు గ్రామాల్లో పంటచేలను పరిశీలించి మాట్లాడారు. పంటలు చేతికి వచ్చే సమయంలో వర్షాలు లేక పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి సాగుచేసిన పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయని పత్తి, వరి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమయంలో ప్రభుత్వం రైతులకు అండగా ఉండి ఎండిన పంటలకు ఎకరానికి రూ.30వేలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు పొడియం వెంకటేశ్వర్లు, మాలోతు రావుజా, వూకంటి రవికుమార్, హేమాని రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం మొబైల్ కోర్టు జడ్జిని విధుల నుంచి తొలగించాలి

**-కలెక్టర్, ఐటీడీఏ పీవోలకు ఆదివాసీ నేతల ఫిర్యాదు**

*ములకలపల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త :*



భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని మొబైల్ కోర్టులో జరిగే అవినీతిని బయటపెట్టేందుకు ఆదివాసీ నాయకులు ఊకే ముక్తేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివాసీలు పెద్ద ఎత్తున వెళ్లి భద్రాచలం ఐటీడీఏ పీవో, కలెక్టర్‌లకు ఫిర్యాదు చేశారు. కేస్ నెంబర్ 365/2022లో ఇంజక్షన్ ఆర్డర్, పోలీస్ ప్రొటెక్షన్‌లను రికార్డు, సాక్షాలు ఏదీ కూడా పరిగణనలోకి తీసుకోకుండా ఈ కేసును సెలవు రోజుల్లో కూడా నడిపి ఏకపక్ష నిర్ణయం తీసుకుని డిక్రి ఆర్డర్ ఇచ్చిన మొబైల్ కోర్టు జడ్జి శివాజీని విధుల నుంచి తొలగించాలని, పిటిషనర్ తరఫున న్యాయవాది ఏజెన్సీలో ఉంటూ అన్యాయం చేస్తున్న ఎంవి.ప్రసాద్‌ను బార్ అసోసియేషన్ నుంచి లైసెన్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కోర్టు సమయాన్ని వృదాచేసి తప్పుడు ఆర్డర్లకు పాల్పడూ జడ్జికి కర్త, కర్మ క్రియ ఇతనే వహిస్తూ కోర్టును తప్పుదోవ పట్టిస్తూ పూర్తిగా ఆదివాసీలకు అన్యాయం చేస్తూ కోర్టులో డబ్బులు ఎవరికి ఇస్తే వారికి ఆర్డర్లు ఇప్పిస్తున్న ప్రసాదరావు, మరికొందరు న్యాయవాదులు మొబైల్ కోర్టును అక్కడి నుంచి ఎత్తివేసి కలెక్టర్ ఆధీనంలో నడిపించాలని సంఘ నాయకులు డిమాండ్ చేశారు. దీనిపై విచారణ చేసి న్యాయం చేయాలని కలెక్టర్, పీవోలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘ నాయకులు ఊకే ముక్తేశ్వరరావు, బాడిశ భిక్షం దొర, ఆదివాసీ నాయకులు అధికసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## అవినీతి రహిత సమాజాన్ని నిర్మిద్దాం : ఎస్‌బీఐ మేనేజర్ రాజేంద్రనాయక్

*ములకలపల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త :*

అవినీతి రహిత సమాజాన్ని నిర్మిద్దామని ఎస్‌బీఐ ములకలపల్లి బ్రాంచి మేనేజర్ రాజేంద్రనాయక్ అన్నారు. గురువారం బ్యాంకులో గత నెల 30 నుంచి నవంబర్ 5వ తేదీవరకు జరిగే విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా ఖాతాదారులు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు జరగకుండా ఉండాలంటే ప్రతి ఖాతాదారులు సామాజిక మాధ్యమాల్లో వచ్చే లింకులను ఓపెన్ చేయవద్దని, తెలియని వాటిని బ్యాంకు అధికారులను అడిగి తెలుసుకోవాలే తప్ప ఎవరూ కూడా తమ మొబైల్‌లో ఇష్టం వచ్చినట్లు లింక్‌లు ఓపెన్ చేయవద్దని, ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు చెప్పకూడదని, కొందరు సైరబ్ నేరగాళ్లు ఖాతాదారులను మోసం చేసేందుకు కాల్స్ చేసి బ్యాంకు నుంచి అధికారిగా మాట్లాడతారని వాటిని నమ్మవద్దని అవగాహన కల్పించారు. సైబర్ మోసాల పట్ల ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి సందేహాలున్నా బ్యాంకులో సంప్రదించాలని కోరారు. ఎస్‌బీఐ యాప్‌లో యోనో యాప్‌ను వాడితే సైబర్ క్రైం నుంచి వెసులుబాటు ఉంటుందని, గూగుల్, ఫోన్‌పేల కన్నా ఈ యాప్ ఎంతో రక్షణ ఇస్తుందని తెలిపారు. ఈ కార్యకమ్రంలో బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ బి.అశోక్‌కుమార్, క్యాషియర్ సుకుమార్, ఎం.సురేష్, ఆర్.సాయినాథ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటర్లను చైతన్యపరిచేందుకు కళాజాత బృందాల ద్వారా అవగాహన

*చుంచుపల్లి, నవంబర్ 2 - ప్రభాతవార్త:*



మండలంలోని బాబూక్యాంప్, ఎన్‌కేనగర్ పంచాయతీల్లో జిల్లాలో 166 పోలింగ్ కేంద్రాల్లో గత ఎన్నికల్లో తక్కువ శాతం పోలింగ్ నమోదు అయినందున కలెక్టర్ ఆదేశాల మేరకు, డీపీఆర్‌వో పర్యవేక్షణలో కళాజాత ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. ఎంపీడీవో మందా మంగమ్మ, ఎంపీవో గుంటి సత్యనారాయణలు పరనయవేక్షించారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ఆధ్వర్యంలో ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటుకి ప్రలోభ పడకుడదని, నూటికి నూరుశాతం ఓటింగ్ శాతం పెంచే విధంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారంతా ఓటరుగా నమోదు కావాలని చెప్పారు. కళాకారులు కొంపెల్లి బాలకృష్ణ, అలవాల కృపానందం, కేక్ మూస, మిట్టపల్లి నరేందర్, ముత్తవరం ధనలక్ష్మి, గుగులోత్ నీల, షేక్ కౌసర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పునాదులను బతికిస్తున్న అక్షరజ్ఞానం లేని ఆదివాసీలు

**అశ్వారావుపేట నియోజకవర్గ ఆదివాసీ ఎమ్మెల్యే అభ్యర్థి ఊకే రవి**

*ములకలపల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త :*



రాజ్యాం గంలో అత్యున్న వ్యవస్థ ప్రజాస్వామ్యంలో ప్రస్తు తం ప్రజాస్వామ్యాన్ని బతికి స్తున్నది ఆదివాసీలు మాత్ర మేనని గ్రామస్థులు గ్రామ మేనిఫెస్టోను తయారుచేసి ప్రశ్నించడం అంటే ప్రజాస్వామ్య పునాదులను బతికించడమే అని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఊకే రవి అన్నారు. ఎటువంటి చదువు అక్షర జ్ఞానం లేని వ్యక్తులు ప్రశ్నించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. మండలంలోని రాచన్నపేట పంచాయతీ మోటుగూడెం, రాసన్నగూడెం, గ్రామాల్లో ఆదివాసీలకు అవగాహన కల్పించి ఓటువేసి గెలిపించాలని కోరారు. ఆదివాసీల సంక్షేమం కోసం, ఆదివాసీల కష్టాలను తీర్చేందుకు తనవంతు కృషిచేస్తానని, తనను గెలిపించి ఆదివాసీల సత్తా చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోడా శ్రీను, కీసర నాగరాజు, గ్రామస్థులు, యువకులు, ఆదివాసీలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని బతికించాల్సిన ఆవశ్యకత ఆసన్నం

- సామాన్యులు బతకలేని పరిస్థితి దాపురించింది
- ఈ ఎన్నికల్లో తిన్నదంతా కక్కిస్తాం
- కేసీఆర్‌ను పామ్‌హౌస్‌కి పరిమితం చేస్తాం
- తుమ్మల, పొంగులేటి పిలుపు

ఖమ్మంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ





ప్రభాతవార్త ఖమ్మం నవంబర్ 2 : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బ్రతికించాల్సిన ఆవశ్యకత ఆసన్నమైందని ఖమ్మం, పాలేరు అసెంబ్లీ అభ్యర్థులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం నగరంలో పెద్దఎత్తున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో సామాన్యులు బ్రతకలేని పరిస్థితి దాపురించిందన్నారు. ఈ ఎన్నికల్లో తిన్నదంతా కక్కిస్తామని ఎట్టి పరిస్థితుల్లోనూ అవినీతి అక్రమాలతో కూడబెట్టిన సొమ్మును కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బయటికి తీస్తామని హెచ్చరించారు. రహదారులు మౌలికవసతులు కల్పించి ఆధునిక ఖమ్మంగా ప్రగతికి బాటలు వేయిస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యమని తద్వారా కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, సోనియాగాంధీ ఆదేశాల మేరకు ఖమ్మంలో పోటీచేస్తున్న తరుణంలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ 5ఏళ్ల పాలనలో అవినీతి అక్రమాలు, భూ కబ్జాలు, దందాలు విచ్చలవిడిగా పెరిగిపోయాయని విమర్శించారు. పాలేరు నుంచి పర్ణశాల వరకు ఊహించిన దానికన్న అభివృద్ధి జరిగిందని వివరించారు. నాటి తుమ్మల నేటి తుమ్మలకు చాలా వ్యత్యాసం ఉందని తన దృష్టి అంతా అభివృద్ధి వైపే తప్ప మరోవైపు ఉండదని అన్నారు. రాజకీయాల్లో చాతనైన మేరకు ప్రజలకు సేవ చేసి వారి మనసు దోచుకోవాలి తప్ప పంచాయితీలు పెట్టి పోలీస్‌స్టేషన్ చుట్టూ తిరిగే విధానం రాజకీయ నాయకుని లక్షణం కాదన్నారు. తాను పాలేరు నియోజకవర్గం నుండి పోటీచేయాలనే పట్టుదల ఉన్నప్పటికి పార్టీ అధిష్టానం మేరకు ఖమ్మంలో మీ ముందుకు వచ్చి నిలబడి ఓట్లు అడుగుతున్నానని ప్రతిఒక్కరు సహకరించి అఖండ విజయం చేకూరిస్తే మీకు అండగా ఉంటానని తెలిపారు. సభా వేదిక మీద నుంచి తుమ్మల ఖమ్మం అభివృద్ధి పై చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. నగరంలోని వివిధ డివిజన్‌లు ప్రాంతాల్లో సందర్శించిన వారికి మహిళలు మంగళహారతులతో భారీ ఎత్తున తరలివచ్చిన ప్రజల సమక్షంలో తుమ్మల, పొంగులేటిలను సభావేదికల్లో భారీ గజమాలతో సన్మానించి వివిధ పార్టీలనుంచి చేరిన వారికి మెడలో కండువాలు వేసి స్వాగతం పలికారు. ఖమ్మం నగరంలో తుమ్మల పొంగులేటి కలిసి పాదయాత్ర ఓపెన్‌టాప్ జీప్‌లో, భారీ ద్విచక్ర వాహనాలతో ర్యాలీ అనంతరం వేలాది మంది వెంటరాగా కాంగ్రెస్ లో జోష్ నింపుకుంది తుమ్మల క్యాంప్ నుంచి బయలుదేరిన వాహన శ్రేణి ర్యాలీలు అన్ని డివిజన్‌లలో పర్యటించిన అనంతరం ఎస్ఆర్ గార్డెన్‌కు చేరుకుంది.



## ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలి

-అన్ని పార్టీలు సువిధ ద్వారా ముందస్తు అనుమతులు తీసుకోవాలి

-పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతిక్‌జైన్



మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 02 ః ఎన్నికల ప్రక్రియను ప్రశాంతగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ అన్నారు. ఆయన గురువారం మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో పినపాక నియోజకవర్గం-110(ఎస్టీ)లో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎన్నికల నియమావళి నోటిఫికేషన్ ఎన్నికలు పూర్తయ్యే వరకు రాజకీయ పార్టీలు విధిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలన్నారు. అన్ని రాజరీయ పార్టీలు సభలు, ర్యాలీలకు ముందస్తుగా పర్మిషన్ తీసుకోవాలన్నారు. సభలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించే స్థలం, సమయం తదితర వివరాలను స్థానిక పోలీస్ అధికారులకు తెలియజేయాలన్నారు. లౌడ్ స్పీకర్లకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని తెలిపారు. అన్ని పార్టీలు సువిధ యాప్ ద్వారా ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. తొలుత సువిధ ద్వారా అనుమతులు పొందేందుకు రాజకీయ పార్టీల ప్రతి నిధులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో పినపాక నోడల్ ఆఫీసర్, మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేందర్‌రావు, ఏఆర్వో రాఘవరెడ్డి, ఎలక్షన్ సెల్ నాగరాజు, రామ్ నాయక్, రాజీకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సంతలో ఎల్ఈడీ లైట్ల ఏర్పాట్లు



కొత్తగూడెం, నవంబర్ 2 – ప్రభాతవార్త: కార్మిక ప్రాంతమైన రుద్రంపూర్ సెంటర్‌లో గురువారం ఏరియా వర్క్‌షాప్ ఎస్ఈ టి.శ్రీకాంత్ ఆదేశాల మేరకు ఎల్ఈడీ లైట్లను ఏర్పాటు చేశారు. గత కొంత కాలంగా లైట్లు లేకపోవడంతో ఈ ప్రాంతం చీకటి మయంగా మారింది. ప్రతీ గురువారం ఇక్కడ వారాంతపు సంతను నిర్వహిస్తుంటారు. సంతకు వచ్చే కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ప్రభావిత ప్రాంతాల ప్రజలు కూడా సంతలో తమకు కావాల్సిన వస్తువులు, కూరగాయలను కొనుగోలు చేస్తుంటారు. గురువారం ఎల్ఈడీ లైట్లను ఏర్పాటు చేయడంతో వ్యాపారస్తులు, కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఏరియా జీఎం శాలెంరాజు, ఎస్ఈ శ్రీకాంత్, ఎలక్ట్రికల్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

## రేపు టీబీజీకేఎస్ కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశం



కొత్తగూడెం, నవంబర్ 2 – ప్రభాతవార్త: ఈ నెల 4వ తేదీన రామవరం టీబీజీకేఎస్ కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎండీ రజాక్ తెలిపారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ గౌరవ అధ్యక్షురాలు కవిత సూచనలతో 4వ తేదీన బి. వెంకట్రావ్, రాజిరెడ్డి, మల్లయ్యలు వస్తున్నారని, జనరల్ బాడీ సమావేశం సాయంత్రం 5 గంటలకు రామవరం ఆఫీస్‌లో ఏర్పాటు చేయడం జరిగిందని, యూనియన్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శనిగరపు శంకర్, శనిగరపు కుమార్, గౌస్, నాగరాజు, నటరాజ్, చిలక రాజయ్యు, సత్తార్‌బాష, కుమారస్వామి, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐకి ప్రజా ప్రతినిధులు, జిల్లా స్థాయి నాయకుల రాజీనామా

- ఒక్క సీటు కోసం అమరుల త్యాగాలను, సిద్ధాంతాలను తుంగలో తొక్కుతారా
- సీపీఐ కౌన్సిలర్ల రహస్య సమావేశం
- కూనంనేనికి కాకుండా బీసీ అభ్యర్థి సాబీర్‌పాషాకు కేటాయించాలని తీర్మానం
- కౌన్సిలర్ల అభిప్రాయంపై పార్టీ అంతర్గత విషయం... చర్చించి పరిష్కరించుకుంటాం : సాబీర్‌పాషా



కొత్తగూడెం, నవంబర్ 2 – ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాల నేపద్యంలో ఓట్ల కోసం, సీట్ల కోసం, పదవుల కోసం వ్యక్తిగత ప్రయోజనాల కోసం వాడు కాకపోతే వీడు... వీడు కాకపోతే వాడు... అని ప్రవర్తిసూనత చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలను విస్మరించిన రాష్ట్ర పార్టీ నాయకుల తీరును నిరసిస్తూ ఎనిమిది మంది కౌన్సిలర్లు, జిల్లా నాయకులు రాష్ట్ర పార్టీ నాయకత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తున్నారు. కొత్తగూడె నియోజకవర్గం సీటును బీసీ నాయకుడైన ఎస్‌కే సాబీర్‌పాషాకు ఇవ్వకపోతే రాజీనామా చేస్తామని అల్టిమేటం జారీ చేశారు. ఈ సందర్భంగా వారు రహస్యంగా సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. స్వార్థపూరిత రాజకీయాల కోసం వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఎర్రజెండాను మస్కబారింపజేస్తున్నారని వారు విమర్శించారు. ప్రజా సమస్యలపై, ప్రజా పోరాటాలను విస్మరించి పదవుల కోసం ప్రాకులాడటమే కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతమని నాయకులను వారు సూటిగా విమర్శించారు. భారత కమ్యూనిస్టు పార్టీ యోధులు తాము సంపాదించిన భూములను పేద ప్రజలకు పంచితే, నేటి నాయకులు సీట్లు పంచుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పొత్తుల పేరుతో పార్టీ సిద్ధాంతాలను పార్టీని నీరు గార్చారని, సీట్లు, ఓట్లు అనే నినాదాన్ని మరిచి ప్రజా సమస్యలపై నింతరం పోరాటాలు చేసి ఉంటే ఇవాళ రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా కమ్యూనిస్టు పార్టీలు ప్రజల ముందు ఉండేవని అన్నారు. అలా కాకుండా ఒక్క సీటు కోసం వెంపర్లాడుతున్నారని, ప్రజలు మమ్ములనే నిలదీస్తుంటే సమాధానం చెప్పే స్థితిలో నాయకులుగా సమాధానం చెప్పే స్థితిలో మేము లేనందున రాష్ట్ర పార్టీ తీరును నిరసిస్తూ ఈ రాజీనామా అల్టిమేటం జారీ చేయడం జరిగిందని అన్నారు. అనేక సంవత్సరాలు పార్టీలో కొనసాగి రాజీనామా అల్టిమేట్ మాకు బాధాకరమని అని పిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, కొత్తగూడెం టౌన్ కార్యదర్శి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వై.శ్రీనివాస్‌రెడ్డి, ఎనిమిదో వార్డు కౌన్సి లర్ కంచర్ల జమలయ్య, మాచర్ల శ్రీనివాస్, మునిగడప వెంకటేశ్వర్లు, 11వ వార్డు కౌన్సిలర్ భూక్యా శ్రీనివాస్, 1వ వార్డు కౌన్సిలర్ బోయిన విజయకుమార్, 18వ వార్డు కౌన్సిలర్ పోలోజు సత్యనారాయణచారీ, నేరెళ్లశ్రీనివాస్ పాల్గొన్నారు.

### - కూనంనేనిని ఊహించని షాక్...

కలిసి ఉండే కమ్యూనిస్టు పార్టీలో అసమ్మతి సెగ భట్టుమంటుంది. కాంగ్రెస్ పార్టీ పొత్తులో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గ సీటును సీపీఐ కైవసం చేసుకోవాలని గత కొంతకాలంగా ప్రయత్నిస్తున్న తరుణంలో సొంత పార్టీకి చెందిన కౌన్సిలర్లు తిరుగుబాటుకు సిద్ధపడానడరు. పొత్తు ఉన్నా లేకున్నా సీపీఐ పార్టీ నుంచి జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్న సాబీర్‌పాషాకు టిక్కెట్ ఇవ్వాల్సిందేనని తేల్చి చెప్పారు. లేని పక్షంలో సీపీఐ పార్టీ నుంచి గెలిచిన ఎనిమిది మంది కౌన్సిలర్లు మూకుమ్మడిగా రాజీనామా చేస్తామని రహస్య సమావేశంలో తీర్మానించడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. దీంతో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుకు ఊహించని షాక్ తగిలిందని చెప్పవచ్చు. గతంలో బీఆర్ఎస్ పార్టీ పొత్తులో భాగంగా టికెట్ వస్తుందని భావించిన సాంబశివరావుకు బీఆర్ఎస్ మొదటి విడత అభ్యర్థుల జాబితా విడుదల అయిన తరుణంలో కాంగ్రెస్ పొత్తుల కోసం ముందు అడుగేశారు. ఇంకేముంది కాంగ్రెస్ పొత్తులో భాగంగా కొత్తగూడెం సీటు సీపీఐ పార్టీకి వస్తుంది అన్న నేపద్యంలో సొంత పార్టీలో కుంపటి మొదలైంది. జిల్లా కార్యదర్శిగా పనిచేసునతన్న యువ నాయకు డైన సాబీర్‌పాషాకు సీటు ఇవ్వ కుంటే మూకుమ్మడిగా రాజీనామా చేస్తామని 8 మంది కౌన్సిలర్లు తీర్మానించుకున్నట్లు తెలుస్తోంది.

### – కౌన్సిలర్ల అభిప్రాయంపై పార్టీ అంతర్గత విషయం... చర్చించి పరిష్కరించుకుంటాం: సాబీర్‌పాషా



కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని కొత్తగూడెం మున్సిపల్ సీపీఐ పక్ష కౌన్సిలర్ల అబిప్రాయంపై చర్చించి సా మరస్యంగా పరిష్కరిం చుకుంటామని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. సీపీఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో గురువారం ఆయన మాట్లాడుతూ... సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు నాయకత్వంలో జిల్లాలో కొత్తగూడెం నియోజకవర్గంలో ఐక్యంగా నిబద్ధతతో పనిచేస్తున్నామని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం నుంచి కూనంనేని సాంబశివరావును వచ్చే ఎన్నికల్లో గెలిపించుకోవాలని, ఇటీవల జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో నిర్ణయించుకొని ముమ్మరంగా ప్రచారం చేస్తున్నామని అన్నారు. బూత్ కమిటీలు ఏర్పాటు చేసుకొని పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో నిమగ్నమయ్యాయని తెలిపారు. జిల్లా కార్యవర్గ నిర్ణయంపై కొత్తగూడెం మున్సిపల్ సీపీఐ పక్ష కౌన్సిలర్ల మీడియా ద్వారా తమ అభిప్రాయాన్ని బహిర్గత చేశారని, ఈ అంశాన్ని అంతగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని, అది పార్టీ అంతర్గత విషయమని అన్నారు. అయినప్పటికీ ఐక్యంగా కూనంనేని గెలుపు కోసం అందరం కలిసి పనిచేస్తామని అన్నారు.

# జంట నగరాలకు ధీటుగా ఖమ్మం అభివృద్ధి

**అభివృద్ధి కొనసాగింపు కోసం నన్ను గెలిపించండి**

**ఖమ్మం నియోజకవర్గం అభ్యర్థి పువ్వాడ**



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం నగరం 45వ డివిజన్ నందు ఖమ్మం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యువ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఖమ్మం నగరాన్ని జంట నగరాల దీటుగా అభివృద్ధి చేశానని, అభివృద్ధి కొనసాగింపుకై తనను గెలిపించాలని కోరారు. ఖమ్మంలో అరాచక శక్తులను అణగదొక్కి అభివృద్ధి పదం వైపు నడిపించాలని, నగరంలో నేటి వరకు ఎలాంటి వసూళ్లు, చందాలకు పాల్పడకుండా బెదిరింపులు లేకుండా ఖమ్మం శాంతి భద్రతలకు నిలయంగా మార్చామని అన్నారు. గత 40 సంవత్సరాలుగా జరగని అభివృద్ధిని నేను నాలుగు సంవత్సరాల కాలంలో చేసి చూపించానని, నగర ప్రజలు భయపడాల్సిన పని లేకుండా చేశామన్నారు. రాజకీయ వలస పక్షులు వస్తుంటాయి, పోతుంటాయని, అటువంటి వారిని ఏమరపాటున నమ్మితే జరుగుతున్న అభివృద్ధి ఆగిపోయే ప్రమాదం ఉందని, అటువంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అభివృద్ధి వైపు ఉండి గెలిపించాలని, అందుకు బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు పారుపల్లి రమేష్, హరిగోపాల్, రమణ, కృష్ణరెడ్డి, చరణ్, నవీన్, నంద, మౌలాలి, సాహు, నర్సింహారావు,



కార్పొరేటర్ బుడిగం శ్రీనివాసరావు, బీఆర్ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు, మెడికల్ రిప్రజెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## బీఆర్ఎస్‌లో భారీగా యువత చేరిక

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :



ఖమ్మం నగరం త్రీ టౌన్, 46వ డివిజన్, త్రీ టౌన్ ప్రాంతం నుండి కన్నం ప్రసన్న కృష్ణ ఆధ్వర్యంలో ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ సమక్షంలో దాదాపు 75 మంది యువత బీఆర్ఎస్‌న పార్టీలో చేరారు. వారికి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో జ్ఞానేశ్వర్, జాని, దోసపాటి రాజు, మారపాక సందీప్, షరీఫ్, నరేష్‌లతో పాటు 75 మంది యువకులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, బొల్లేపల్లి విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## పచ్చదనం పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

**-ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్**

భద్రాచలం, ప్రభాతవార్త :



పచ్చదనం పరిశుభ్రతకు ప్రాధా న్యత ఇవ్వాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ తెలిపారు. ఐటిడిఏ ప్రాంగణంలోని చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రంగా ఉంచుకోవాలని పిచ్చి మొక్కలు ముళ్ళ పొదలు ఎప్పటికప్పుడు సిబ్బంది జాగ్రత్తగా తొలగించుకోవాలని పిఓ తెలిపారు. హరితహారంలో భాగంగా నీడను పండ్లను పూలుపూసే మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ ఐటీడీఏ ప్రాంగణంలోని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ తానీజీ డిటిఆర్ఓఎఫ్ఆర్ శ్రీనివాస్ మేనేజర్ ఆదినారాయణ హార్టీకల్చర్ చిట్టిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ గ్రౌండ్‌ను పరిశీలించిన మంత్రి పువ్వాడ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



ఈనెల 5వ తేదీన ఖమ్మం ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాల గ్రౌండ్స్ లో జరగనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ ప్రాంగణాన్ని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, రాజ్యసభ సభ్యులు ఎంపీలు నామా నాగేశ్వర రావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు ఇతర ప్రజాప్రతినిధులు పరిశీలించారు. ఈ మేరకు పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ అంతరాయం, పార్కింగ్, స్టేజ్, వీఐపీ గ్యాలరీ, వివిధ గ్యాలరీలు తదితర అంశాలపై చర్చించారు.

## గడచిన 9 ఏళ్లలో అన్ని విధాలుగా అండగా నిలిచా



**-ఎంఎస్ఓ, కేబుల్ ఆపరేటర్స్ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం నగరం త్రీ టౌన్ బృందావనం గార్డెన్స్ నందు జరిగిన కేబుల్ టీవీ ఎంఎస్ఓ, ఆపరేటర్స్, టెక్నీషియన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాజరై ప్రసంగించారు. గడచిన 9 ఏళ్లలో మీకు అన్ని విధాలుగా అండగా నిలిచానని, ఎవరికి ఎలాంటి కష్టం రాకుండా మీకు పెద్ద అన్నలా అండగా నిలిచున్నామని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎంఎస్ఓ అనేక సమస్యలను ప్రభుత్వం పరిష్కరించిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో కేసీఆర్‌కి మద్దతుగా నిలవాలని, మళ్ళీ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చే విధంగా పని చేసి బీఆర్ఎస్‌ను గెలిపించుకుందామని కోరారు. వచ్చే ఎన్నికల్లో మన ప్రభుత్వంను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆర్‌జేసీ కృష్ణా, పల్లా రాజశేఖర్, ఎంఎస్ఓలు యార్లగడ్డ రాఘవ, వెరపనేని శ్రీనివాస్, కనపర్తి సంజీవ రావు, ఎండి ఉస్మాన్, పేడేటి వెంకట్, పాలడుగు పాపారావు, రుద్రగాని ఉపేందర్, తోక ప్రవీణ్, భరత్, ఆదినారాయణ, కొండా రామారావు, బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు, పిల్లి విజయ్ పాల్, ఆపరేటర్స్, టెక్నీషియన్స్ పాల్గొన్నారు.

## డాక్టరేట్ అవార్డు అందుకున్న నర్సాపురం ఉపాధ్యాయుడు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న నాంపల్లి మధుసూదన్‌రావు డాక్టరేట్ అవార్డును అందుకున్నారు. ఇటీవల డాక్టర్ రేఖశర్మ పర్యవేక్షణలో అంతిందో దశక్ కీ హిందీ ఖహనియా మే సమాజ్‌వాది యదార్థ్ వాద్ అనే అంశంపై పరిశోధనాత్మక గ్రంధాన్ని హిందీ ఉపాధ్యాయుడు మధుసూదన్‌రావు సమర్పించారు. ఇందుకు గాను ఉస్మానియా విశ్వ విద్యాలయం 83వ స్నాతకోత్సవంలో వైస్ చాన్సిలర్ ప్రొఫెసర్ రవీందర్, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న శంతన్‌నారాయణ్ (అమెరికా) ఆధ్వర్యంలో పీహెచ్‌డీ అవార్డును మధుసూదన్‌రావుకు అందించారు. ఈ కార్యక్రమంలో విశ్వ విద్యాలయ చాన్సిలర్, రాష్ట్ర గవర్నర్ డా. తమిళసై సౌందరరాజన్ పాల్గొని డాక్టరేట్ సాధించిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. డాక్టరేట్‌ను అందుకున్న నాంపల్లి మధుసూదన్‌రావును పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోళ్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, ఎంఈవో సున్నం సమ్మయ్య,

విద్యాకమిటీ చైర్మన్ ఎం.విద్యాసాగర్, పలువురు సభ్యులు, పాఠ శాల నిర్మాణ దాత సూదిరెడ్డి రమణారెడ్డి, పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, ఆయనకు అభినందనలు తెలిపారు.



## తుమ్మల సమక్షంలో గ్రానైట్ టైల్స్ అసోసియేషన్ చేరిక

**- జిల్లా గౌరవ అధ్యక్షులు తమ్మినేని సాగర్**

ప్రభాతవార్త, ఖమ్మం, నవంబర్ 2 :

ఖమ్మం జిల్లా గ్రానైట్ టైల్స్ అసోసియేషన్ యూనియన్ (బిఆర్ఎస్‌కెవి) ఆధ్వర్యంలో భారీ ఎత్తున వివిధ అనుబంధ సంఘాల బాధ్యులు ఖమ్మం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ గూటికి చేరారు. తుమ్మల క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారి చేరిక వివరాలను ఖమ్మం జిల్లా గ్రానైట్ టైల్స్ అసోసియేషన్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు తమ్మినేని సాగర్ పత్రికలకు విడుదల చేశారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో అధ్యక్ష కార్యదర్శులు కర్నె రాములు, ఎనుముల సాయిబాబు సీనియర్‌నాయకులు ఎస్‌కె సమద్, డి ప్రభాకర్ డ్రస్సింగ్ కమిటి అధ్యక్షులు పి వెంకన్న, ప్లమింగ్ కమిటీ అధ్యక్షులు మంగిలాల్ సీనియర్ సభ్యులు, కార్యవర్గ సభ్యులు బాబు, నగేష్, చంద్రయ్య, రవి, వెంకన్నలను సాదరంగా ఆహ్వానించి వారి మెడలో కాంగ్రెస్ కండువాలు వేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గప్రసాద్, మాజీ ఎమ్ఎల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, నగర అధక్షులు మహ్మద్ జావీద్, కార్పొరేటర్ కమర్తపు మురళి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గూటికి గులాబీ కార్పొరేటర్

ప్రభాతవార్త ఖమ్మం, నవంబర్ 2:

ఖమ్మం నగర తొమ్మిదవ డివిజన్ బిఆర్ఎస్ కార్పొరేటర్ జాన్‌బీనాగుల్‌మీరా కాంగ్రెస్ గూటికి చేరారు గులాబీ కార్పొరేటర్ ఆ



పార్టీకి స్వస్తి పలికి తన డివిజన్‌లోని అనుచరులతో కలిసి గురువారం ఖమ్మం అసెంబ్లీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో వారందరికీ మెడలో కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర అధ్యక్షులు మహ్మద్‌జావీద్ ఆధ్వర్యంలో వారందరికి స్వాగతం పలికి పార్టీలో చేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మాజీ కార్పొరేటర్ చావా నారాయణరావు, పాపటపల్లి మాజీ సర్పంచ్ భూక్య లాలు పాల్గొన్నారు.




## మణుగూరులో హెల్త్ క్యాంప్

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 02 :



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం మణుగూరు పీకే-1 సెంటర్ నందు హెల్త్ క్యాంప్ నిర్వహించారు. మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శివకుమార్ జ్వరపీడితులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పీహెచ్‌సీలో టీ-హబ్ ద్వారా అన్ని రకాల రక్త పరీక్షలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంప్రసాద్, రమాదేవి, రవి, తార, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ పక్షోత్సవాలు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 02 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో రక్షణ పక్షోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం ఏరియాలోని కొండాపురం భూగర్భగని నందు రక్షణ పక్షోత్సవాల్లో సింగరేణి కళాకారులు రక్షణ మూఢనమ్మకాలు నేపథ్యంలో కొత్త మలుపు సందేశాత్మక హాస్యభరిత నాటికను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్, రక్షణ తనిఖీ బృందం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పినపాక బీజేపీ అభ్యర్థిగా పొడియం బాలరాజు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 02 :



తెలంగాణ శాసన సభకు ముచ్చటగా మూడోవ సారి జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పినపాక నియోజకవర్గం స్థానం నుంచి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పొడియం బాలరాజు పేరును ఆ పార్టీ అధిష్టానం గురువారం అధికారికంగా ప్రకటించింది. ఈ సారి కమలం గుర్తుపై బీజేపీఅభ్యర్థిగా పొడియం బాలరాజు బరిలోకి దిగుతున్నారు. అశ్వాపురం మండలం బీజీ కొత్తూరు గ్రామానికి చెందిన బాలరాజు ఇన్‌కాంటాక్స్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు. తన మీద నమ్మకంతో పినపాక అభ్యర్థిగా ప్రకటించినందుకు బీజేపీ కేంద్రం, రాష్ట్ర పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధి హామీ పనులు పరిశీలించిన ఎంపిడిఓ

పినపాక, నవంబర్ 02, ప్రభాతవార్త

మండల పరిధిలోని బోటిగూడెం గ్రామ పంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపిడిఓ చంద్రశేఖర్ గురువారం పరిశీలించారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పని కల్పించాలని, అదేవిధంగా కూలీల సంఖ్య పెంచాలని పనికి హాజరైన కూలీల నమోదు పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రతి రోజు ఎంతమంది కూలీలకు పని కల్పిస్తున్నారు. ఇప్పటి వరకు ఎన్ని రోజులు పని పూర్తి చేశారు, కూలీలకు ఎంత డబ్బులు వచ్చాయని అని ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఈసీ వీరభద్ర స్వామి, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, ఫీల్డు అసిస్టెంటు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్‌తోనే మేలు

### మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 02:



అన్ని వర్గాలకు మేలు చేసే పార్టీ కాంగ్రెస్ అని, పేదల పార్టీ హస్తం పార్టీని ప్రజలందరు ఆశీర్వదించాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండల రామానుజవరం గ్రామంలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ గెలవు కోసం సైనికుల్లా పనిచేయాలన్నారు. రెండు సార్లు బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అభివృద్ది జరగలేదన్నారు. ప్రతి ఓటరు దృష్టికి కాంగ్రెస్ 6 గ్యారంటీ పథకాలను తీసుకెళ్లి ప్రచారం నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, కేవీ రావు, జి. నాగేశ్వరరావు, వి. వెంకట్రావు గౌడ్, జి.కనకయ్య, ఆవుల సర్వేశ్వరరావు, తాటి భిక్షం, టీవీ సుబ్బారెడ్డి, ఎంకేఎం రాజు, లతీఫ్, మాదాడి రాజేష్, తమ్మిశెట్టి సాంబ, పాల్వంచ రాములు తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడి వైద్యఖర్చులకు గౌతమీస్ఫూర్తి ఆర్థికసాయం

అశ్వాపురం,నవంబర్02,ప్రభాతవార్త.



మండలపరిధిలోని ఆనందాపురం పంచాయతీకి చెందిన ఎస్ ప్రసన్నరావుకు ఇటీవల హైదరాబాద్‌లోని ఇఎస్ఐ హాస్పిటల్‌లో గుండెకు శస్త్రచికిత్స జరిగింది. బీఎస్ఎన్ఎల్ కాంట్రాక్టరు వద్ద కాంట్రాక్ట్ పద్దతిపై పనిచేసే ప్రసన్నరావు ఆర్థికస్తోమత లేక వైద్యఖర్చులకు గౌతమీ స్ఫూర్తి ఫౌండేషన్‌ను ఆశ్రయించగా స్పందించిన ఫౌండేషన్ సభ్యులు గురువారం 15వేల రూపాయలు బాధితుడి ఇంటికివెళ్ళి అందజేశారు. నగదు అందజేసిన వారిలో ఫౌండేషన్‌సభ్యులు కె సోమయ్య, ఇ నారాయణరాజు వున్నారు.

## బీజేపీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలి

అశ్వాపురం,నవంబర్02,ప్రభాతవార్త.

పినపాక నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గెలుపుకు పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పార్టీ రాష్ట్ర నాయకులు మహబూబాబాద్ పార్లమెంటరీ కన్వీనర్ ముక్కు శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మొండికుంటలో పార్టీ మండల అధ్యక్షులు తాటిపాముల ఐలయ్య అధ్యక్షతన జరిగిన మండలకమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి ఓటరును కలవాలని తెలిపారు. ఈ సమావేశంలో పినపాక నియోజకవర్గ కన్వీనర్ పున్నం బిక్షపతి జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా సీతారాం నాయక్ మోరంపల్లి బంజర సర్పంచ్ భూక్యా దివ్యశ్రీ జిల్లా కార్యదర్శి బత్తుల రామకృష్ణ నియోజకవర్గ విస్తారక్ కొండి ప్రభాకర్‌రావు జిల్లా కార్యవర్గసభ్యులు సురకంటి లింగారెడ్డి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కొల్లు లింగారెడ్డి ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు గోసుల రాములు మమజలా మోర్చా మండల అధ్యక్షురాలు సోమ కృష్ణకుమారి సోషల్ మీడియా కన్వీనర్ ఉమ్మా సుధాకర్‌రెడ్డి మండల కార్యదర్శి కోలా భాస్కర్ నాయకులు బండ్ల నాగేశ్వరరావు పగడాల కృష్ణారెడ్డి సురకంటి మల్లారెడ్డి ఎంబడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## తహశీల్ కార్యాలయం ముందు మహిళ నిరసన

అశ్వాపురం,నవంబర్02,ప్రభాతవార్త.



గత సంవత్సరం మండలంలో గోదావరి వరదలు వచ్చినపుడు ముంపు బాధితులను మొండికుంటలోని కేవీఆర్ ఫంక్షన్‌హాల్‌కు తరలించారు. అప్పటి తహశీల్దార్ సురేష్‌కుమార్ సూచనలమేరకు మొండికుంటలో కిరాణా షాపు నిర్వహించే బద్దం చంద్రకళ 26800రూపాయల కిరాణా సరుకులు అందజేసింది. వాటిలో 10వేల రూపాయలు మాత్రమే చంద్రకళకు చెల్లించారు. మిగిలిన 16800రూపాయల కోసం తహశీల్దార్ కార్యాలయం చుట్టూ చెప్పులరిగేలా తిరిగినా ఎవరూ పట్టించుకోకపోవడం, పైగా ఎవరికి సరుకులు ఇచ్చావో వారినే అడుక్కోమని దురుసుగా తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది చెప్పడంతో విసుగుచెందిన ఆమె గురువారం తనకు డబ్బులు కావాలని కార్యాలయం ముందు నిరసన దీక్ష చేపట్టింది. విషయం తెలుసుకున్న మొండికుంట సర్పంచ్ మర్రి మల్లారెడ్డి ఆమెకు నచ్చచెప్పి తహశీల్దార్ ఇవ్వకపోతే నేను ఇస్తానని హామీ ఇచ్చి నిరసన విరమింపజేశారు.

## పురుగుమందు దుకాణాల ఆకస్మిక తనిఖీ

### ఎడిఎ తాతారావు

పినపాక, నవంబర్ 02, ప్రభాతవార్త



మండల పరిధిలోని ఇ.బయ్యారంలో గల విత్తనాలు, పురుగుమందుల దుకాణాలను ఏడిఎ తాతారావు, మండల వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. వ్యవసాయానికి సంబంధించిన ఎరువులు, పురుగుమందులు, విత్తనాల అమ్మకాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు నకిలీ విత్తనాలు, పురుగుమందులు ఇచ్చి మోసం చేయకూడదని, అలాంటి వారిపై పిడి యాక్టు కింద కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ఒవైసి కూడపలుక్కొని మైనార్టీలకు ద్రోహం చేశారు



ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్

కెసిఅర్ మజ్లీస్ అదినేత వైవసీ ఇద్దరు కలిసి తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీలకు తీరని ద్రోహం చేశారని జిల్లా మైనార్టీ సెల్ అద్యక్షుడు యండి ఖలీల్అహ్మద్ అరోపించాడు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా అద్యక్షుడు భరత్చందర్రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్టీ కర్నాటకలో ఇచ్చిన 5హమీలలో 4అమలు జరుగు తుండగా నిరుద్యోగులకు సంబందించి లెక్కలు తీస్తున్నారని అది కూడాఅమలు చేస్తామని తాము ఇచ్చిన హమీలు అమలు జరుతున్నాయో లేదోఅనేది కర్నాటకకు చెందినవారి అదార్కారు నెంబరును గుగూల్లులో చర్చిచేస్తేవారి డబ్బులు పడిన విషయం తెలస్తుందని ఎవ్వరైనా వెళ్లి తెలసుకోవచ్చునని కాంగ్రెస్ అమలుచేసే హమీలనే ఇస్తుందని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం కాయం తాము ఇచ్చిన 5గ్యారంటీలు అమలు జరగటం గ్యారంటిఅని తెలిపారు. ఇక ముస్టీంలకు మైనార్టీలకు రిజర్వేషన్లుపెంపు వక్స్ భూముల అక్రమణను నియంత్రించడంలోనూ ,మైనార్టీ అబివృద్ది సంక్షేమానికి బడ్జెట్ కేటాయించడంలోనూ, ఇద్దరు మిత్రులు ( కెసిఅర్ ,ఓవైసీ) అన్యాయం చేశారని అన్నారు. 4శాతంగా ఉన్నముస్లీం రిజర్వేషన్ 12శాతానికి పెంచుతామని కెసిఅర్ ఇచ్చిన హమీ బుట్టదాఖలైందని ఇదికేంద్రం చేతులో ఉంటుందని 50శాతం మించి రిజర్వేషన్ ఇవ్వరాదని కోర్టులు చెప్పిన విషయంను గుర్తుచేస్తూ ముస్లీంలను దగా చేశాడని అరోపించాడు. రాజకీయాలలో కూడా మోసం చేశాడని రాజ్యసభకుఅవకాశం ఇవ్వలేదు. ఒక్క యూనివర్శిటికి కూడా విసిని చెయ్యలేదు మైనార్టీ కార్పోరేషన్ నుంచి రుణాలుఅందటంలేదు. లక్షా 53వేలమంది ముస్టీం నిరుద్యోగులు దరఖాస్తు చేసుకుంటే నిదులు లేవని తిరష్కరించారు, 2015=2016తర్వాత అసలు దరఖాస్తులను కూడా తీసుకోలేదు. వక్స్ భూములు 75శాతం గుర్తై, అన్యాక్రాంతమైనాయి, వక్స్ బోర్డురికార్డులగది కి 2017లో తాళం వేస్తే ,ఇప్పటికి తెరవలేదు దీనివల్ల న్యాయవివాదాలున్న భూములను కోల్పోవాల్సి వస్తుందని . ఈ భూములను కాపాడటానికి కెసిఅర్కు ఎలాంటి శ్రద్ద లేదు. మైనార్టీ కాలేజీలు మూయించాడు. విద్యార్దులకు ఫీజు రియంబర్సుమెంటు లేదు. బిఅర్ఎస్ 9ఏండ్ల బడ్జెట్లో 11,230 కోట్లను మాత్రమే మైనార్టీ సంక్షేమానికి కేటాయించారని ఇందులో 35 శాతం నిదులను (8581కోట్లను) జీతాలకు ఇతర పరిపాలనా ఖర్చులకు వినియోగించారు మిగిలు వాటితో మైనార్టీలఅబివృద్ది ,సంక్షేమం ఎలా సాధ్యమని ప్రశ్నించాడు. మైనార్టీలను కలిసి మోసం చేస్తున్న కెసిఅర్ ఒవైసీలకు మైనార్టీలు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని, బిజెపి ఒవైసి కెసిఅర్ ముగ్గురు ఒక్కటేనని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్ది డాక్టర్ మురళీనాయక్ జిల్లా అదికారప్రతినిది చుక్కల ఉదయ్చందర్ తదితరులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్‌లోకి వలసల జోరు

ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్

కాంగ్రెస్పార్టీలోకి వివిద పార్టీలనుండి బారిగా చేరికలు కొనసాగుతున్నవి ఎక్కువగా బిఅర్ఎస్కు రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరుతున్నారు, మహబూబాబాద్ మున్సిపాల్టీ మండలం ,గూడూరు మండలం నెల్లికుదురు కేసముద్రం ఇనుగుర్తి మండలాలనుండి ఈ







చేరికలు బారిగానే ఉన్నవి .మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు భరత్చందర్ రెడ్డి మానుకోట కాంగ్రెసనఅభ్యర్ది డాక్టర్ మురళీనాయక్ సమక్షంలో చేరగా పార్టీలో చేరినవారికి కండువాలు కప్పి సాదరంగా అహ్వానం పలికి పార్టీలో చేర్చుకున్నారు. డాక్టర్ మురళీనాయక్కు కూడా నియోజకవర్గంపై గట్టిపట్టుఉండటం ఇదే సమయంలో డాక్టరుగా మంచి గుర్తింపు ఉండటంతో ఊహించని రీతిలో ఈ చేరకలు సాగుతున్నవి. మహబూబాబాద్ మున్సిపార్టీలో బిఅర్ఎస్ పార్టీలో కీలక నేత ఎడ్లరమేస్ అ పార్టీకి రాజీనామా చేసి 300వందల మందితో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీకౌన్సిలర్ లక్ష్మి బిఅర్ఎస్కురాజీనామా చేసి తన అచురులతో కాంగ్రెస్లో చేరారు. మహబూబాబాద్ మండలంలోని జామండ్లపెల్లి కంబాలపల్లి గ్రామాలలోని బిఅర్ఎస్ కార్యకర్తలు నాయకులు అపార్టీని వదిలి వందలాది మంది కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. ఇదే మండలంలోని బొద్దుగొండ తండాలో బిఅర్ఎస్కు రాజీనామా చేసి కాంగ్రెస్అభ్యర్ది డాక్టర్ మురళీనాయక్ సమక్షంలో చేరారు. ఈ పార్టీలో చేరినవారిలో కోమలత, కొంపెల్లి రాజు, పులిగల్లశ్రీనివాస్ ,కొంపెల్లి మల్లేష్, నరాలరంజింత్, అవులనరేష్, జక్కులవెంకన్న, పులిగిల్లమధు, నాగరబోయిన మహేష్, బొడ్డుపల్లిఎల్లమ్మల అద్వర్యంలో 100కుటుంబాలు కాంగ్రెస్లో చేరారు. నెల్లికుదురు మండలం నుండి వివిద పార్టీల నుండి కూడా బారి చేరికలు సాగాయి నెల్లి కుదురు ఉపసర్పంచ్ గుండ్లపల్లి యాకన్న ,ఫస్ట్ వార్డు, 2వ వార్డు సభ్యులు తోటఅరుణ, గొట్టిముక్కలఅనసూర్య, కొత్తఅప్పిరెడ్డి, సలుగు హనుమంతు ,వరిపెల్లిఉప్పలయ్య, వెన్నం క్రాంతిరెడ్డి, మంచాలకుమార్, లకాకులకిషన్, గొట్టివ ఖక్కుల మన్మదరెడ్డి, కొత్త యాకూబ్రెడ్డి, గుండ్లపల్లి బిక్షం, కొరుగోప్పులరామానుజం, గుండలపల్లిసత్తయ్య, శేక్కర్ల వెంకన్న, బొమ్మగాని యాకన్న, కోలయల్లయ్యతదితరులు అయా పార్టీలకురాజీనామా చేసి కాంగ్రెస్లో చేరారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకుడు ముస్తాఫా



మహబూబాబాద్, ప్రభాతవార్త

మున్సిపాలిటి పరిధిలోని 25వ వార్డు బిఆర్ఎస్పార్టీ అధ్యక్షుడు ముస్తాఫా గురువారం జిల్లా కాంగ్రెస్పార్టీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్చందర్రెడ్డి, నియోజకవర్గ అభ్యర్ధి మురళినాయక్ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముస్తాఫా మాట్లాడుతూ.. బిఆర్ఎస్పార్టీలో నాయకులకు విలువ లేదని కేవలం డబ్బులు ఇచ్చే వారిపై మమకారం ఎక్కువగా ఉందని ఆరోపించారు. ఎమ్మెల్యే తీరు నచ్చకనే కాంగ్రెస్లో చేరానన్నారు. గత కొద్దిరోజుల క్రితం మైనార్టీ బందు, బిసిబందు, దళితబంధు, గృహలక్ష్మి పథకాలలో ఎమ్మెల్యేకు లావాదేవిలు ఉంటేనే పథకాలు వచ్చాయని ఆరోపించాడు. పార్టీలో గత 10సంవత్సరాల నుండి పనిచేస్తున్నా ఇంతవరకు సరైన గుర్తింపు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్పార్టీ ఆరు ప్రవేశపెట్టిన పథకాలు తెలంగాణ ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని నమ్మకం ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గ అభ్యర్థి మురళినాయక్ గెలుపుకోసం ఆహర్నిశలు కృషిచేస్తానని అన్నారు. నేడు 25వ వార్డుతో పాటు ఇతర వార్డుల నాయకులు, కార్యకర్తలు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో 24వ వార్డు అధ్యక్షుడు జనార్ధన్, పద్మం ప్రవీణ్, దిలీప్, బండి వెంకన్న, సలీం, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

------

## అందరి చూపంతా కాంగ్రెస్ వైపే



మహబూబాబాద్ రూరల్, నవంబర్02, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ చేసిన దోపిడిలను ప్రజలు గమనించారని అందుకే అందరి చూపంతా కాంగ్రెస్పార్టీ వైపు ఉందని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కంబాలపల్లి, బొడగుట్టతండా గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ నుండి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్పార్టీ తెలంగాణ ప్రజల కోరిక మేరకు రాష్ట్రాన్ని ఇస్తే ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పులపాలు చేసిన ఘనత కేసిఆర్కే దక్కిందన్నారు. అంతేగాకుండా రాష్ట్రంలో తిన్న సొమ్మును దేశంలో ఖర్చు చేయ్యాలని చూస్తున్నారని దీనిని ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని ప్రజలు, యువత, మేధావివర్గం ఒకేవైపు ఉన్నారని ఆయన గుర్తుచేశారు. మేడిగడ్డ బాగోతం అందరికి తెలిసిందేనని కారుకు పంచరైందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అత్యధిక మెజార్టీతో రేవంత్రెడ్డినాయకత్వంలో ప్రభంజనం సృష్టించనుందని ధీమా వ్యక్తం చేశారు. మహబూబాబాద్ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి మురళినాయక్ గెలుపు ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మురళినాయక్, జిల్లా కాంగ్రెస్పార్టీ అధ్యక్షుడు భరత్చందర్రెడ్డి, నాయకులు శ్రీనివాస్, సురేష్ పాల్గొన్నారు.




## తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ రాబోతుంది : మాజీ మంత్రి రవీందర్‌నాయక్




ఇల్లందు,అర్బన్,నవంబర1, ప్రబాతవార్త:

మరో నెలరోజుల్లో తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ రాబోతుందని ఇల్లందు బిజెపి అభ్యర్థి, మాజీ మంత్రి రవీందర్నాయక్ ఆశాభావం వ్యక్తంచేశారు. గురువారం ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ, అనేక మంది ప్రాణ త్యాగం చేసి సాధించుకున్న తెలంగాణలో దొరలపాలన సాగుందన్నారు. నలుగురే నలుగురు ఈ తెలంగాణను ఏలుతున్నరన్నారు. తెలంగాణలో ఉన్న వేల ఎకరాల భూములను, వివిధసంస్థలకు చెందిన ఆస్తులను, నిల్వ ధనాన్ని దోచుకున్నట్లు ఆరోపించారు. ఉద్యమకారులను దూరం పెట్టి ఉద్యమ ద్రోహులను పక్కన పెట్టుకోని వారికి అన్యాయం చేశారన్నారు. ఉద్యమకారులు వీధుల వెంట తిరుగుతుంటే ఉద్యమ ద్రోహులు ఏసీ కార్లు, రూమ్స్ల్లో ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వంకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడితే వాటిని అమలు చేయకుండ తెలంగాణ ప్రజలకు ద్రోహం చేస్తున్నట్లు ఆరోపించారు. ఏదిఏమైనఈ తెలంగాణ ద్రోహులను దూరం పెట్టాల్సిన అవసరం అసన్నమైందని త్వరలో జరిగే ఎన్నికల్లో బిజెపిని అదరించాల్సిన అవసరం ఉందన్నరు. ఈ సమావేశంలో ఇల్లందు నియోజకవర్గ కోర్డినేటర్ బాలగాని గోపి తదితరులు ఉన్నారు.

## ఘనంగా అమరుల వర్ధంతి



ఇల్లందు,అర్బన్,నవంబర2, ప్రబాతవార్త:

పీడిత ప్రజల కోసం అనేక పోరాటలు చేసి అసువులు బాసిన అమరుల త్యాగాలను నేటితరం నాయకులు అదర్శనంగా తీసుకోవాలని ఎన్డీడివిజన్ నాయకులు తుపాకుల నాగేశ్వరరావు తెలిపారు. గురువారం సత్యనారయణపురం జరిగిన అమరులస్మారక దినోత్సవంలో పీకే వెంకయ్య జెండాను ఆవిష్కరించారు. పేద ప్రజల సమస్యలపై రాజీలేని పోరాటం చేసిన సాధినేనిలక్ష్మయ్య పోరాట పటిమను నేటితరం నాయకులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యాక్రమంలో సారంగపాణి, లింగం, వీరయ్య, రామారావు, నర్సింహరావు, వెంకటేశ్వర్లు, నాగవాణి, వీరన్న, రమేష్, సత్యనారయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సమాధుల పండుగ...

ఇల్లందు,అర్బన్,నవంబర్ 2, ప్రబాతవార్త:



సీఎస్ఐ చర్చి అధ్వర్యంలో పట్టణంలోని కొత బస్టాండ్ వద్ద ఉన్న క్రైస్తవ సమాధల ప్రాంతంలో గురువారం ఘనంగ సమాధుల పండుగ నిర్వహించారు. మృతి చెందిన వారి కుటుంబ సభ్యులు వారి సమాధుల వద్దకు వచ్చి క్యాండిల్స్ని వెలిగించి పూలవేసి నివాళిలర్పించారు. ఈ సమాధుల పండుగ 8 శతాబద్దంనుంచి జరుపుకుంటున్నట్లు తెలిపారు. 8వ శతాబద్దంలో పోస్ గ్రేగోరి సెంట్ పీటర్ బాలిసిక్ చర్చిలో నవంబర్ 2 తేదిన మరణించారని అప్పటి నుంచి ఈఅనవాయితి కొనసాగుతు వస్తుందన్నారు. ఇది ఇలా ఉండగ చనిపోయినవారి అత్మలకు శాంతి చేకురాలనే ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# ఒక్కసారి నాకు అవకాశం ఇవ్వండి.. ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట, ప్రభాత వార్త:** ఈ ప్రాంత మీ బిడ్డగా అడుగుతున్న ఒక్క అవకాశం ఇవ్వండి హుజురాబాద్ నీ మరో సిద్దిపేటలా తీర్చిదిద్దుతానని ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని అబాది జమ్మికుంట, మండలంలోని జగ్గయ్యపల్లి, పెద్దంపల్లి, మాచనపల్లి గ్రామాలలో హుజురాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన కౌశిక్ రెడ్డికి ప్రతి గ్రామంలో అడుగడుగునా గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కౌశిక్ వెంటే మేము అంటూ నినాదాలతో ఒరెత్తించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బాగోగుల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ధాన్యాన్ని కొనకపోతే సిఎం కేసీఆర్ రైతుల కోసం ప్రతి గింజను కొని రైతుల అకౌంట్ లోకి పది రోజులు డబ్బులు పంపిన నాయకుడు అని అన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన కొత్త మేనిఫెస్టోతో ప్రతిపక్షాలకు చెమటలు పడుతున్నాయన్నారు. ఓటమి భయంతో ఇప్పటికే ప్రతిపక్షాలు చేతులెత్తేసాయని అన్నారు. ఇప్పుడున్న ఎమ్మెల్యేకు ఏడుసార్లు అవకాశం ఇచ్చిన అభివృద్ధి చేయలేదని, నాకు ఏడుసార్లు అవకాశం లేదు ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌశిక్ రెడ్డి సతీమణి శాలిని రెడ్డి, టూరిజం డెవలప్‌మెంట్



కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, కేడీసిసి వైస్ చైర్మన్ పింగిళి రమేష్, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు కనపర్తి లింగారావు, జమ్మికుంట ఎంపిపి దొడ్డే మమత ప్రసాద్, జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి వంశీధర్ రావు, పెద్దంపల్లి సర్పంచ్ ఇల్లందుల అన్నపూర్ణ, మాచనపల్లి సర్పంచ్ బొజ్జం కల్పన, వార్డు కౌన్సిలర్లు దయ్యాల శ్రీనివాస్, పాతకాల రమేష్, గాజుల భాస్కర్ లతో పాటు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు వ్యాయామం, క్రీడలకు కొంత సమయం కేటాయించాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**- సుల్తాన్పూర్ జడ్పిహెచ్ఎస్‌లో కిచెన్ గార్డెన్‌ను పరిశీలించిన కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు కృషి చేస్తూ, చదువుతోపాటు వ్యాయామం, క్రీడలకు కొంత సమయం కేటాయించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఎలిగేడు మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్‌ను అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థి దశలో ప్రతి ఒక్కరూ జీవితంలో ఆశయం నిర్దేశించుకొని, దాన్ని సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. సుల్తాన్‌పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్ ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తుందని, కిచెన్ గార్డెన్ కోసం కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సుల్తాన్‌పూర్ గ్రామంలోని పల్లె దవాఖానాను తనిఖీ చేశారు. తదనంతరం కలెక్టర్ గ్రామంలోని పంచాయతీ భవనాన్ని సందర్శించారు. కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి మాధవి, అకాడమిక్ కో ఆర్డినేటర్ పిఎం షేక్, ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, సంబంధిత అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులున్నారు.

## తనిఖీల్లో జప్తు చేసిన కోటి 16 వేల 860 రూపాయలు పూర్తిగా విడుదల

**- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో నిర్వహించిన తనిఖీలలో జప్తు చేసిన సొమ్మును జిల్లా గ్రీవెన్స్ కమిటీకి ఆధారాలను సమర్పించిన వెంటనే విడుదల చేస్తున్నామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఇప్పటి వరకు కోటి 16వేల 860 రూపాయల నగదు జప్తు చేసి, సంబంధిత వ్యక్తులు సమర్పించిన ఆధారాలను తనిఖీ చేసిన జిల్లా గ్రీవెన్స్ కమిటీ, పూర్తి స్థాయి నగదు విడుదల చేసిందని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు నిర్వహించిన తనిఖీలలో 35లక్షల 54వేల 664 రూపాయల విలువ గల ఆర్టికల్స్ జప్తు చేశామని, వీటిలో ఆధారాలు సమర్పించిన 34లక్షల 4వేల 664 రూపాయల విలువ గల ఆర్టికల్స్ విడుదల చేసామని, లక్షా 50వేల రూపాయల విలువ గల 30 డిజె బాక్స్‌లకు సరైన ఆధారాలు జిల్లా గ్రీవెన్స్ కమిటీకి ఇప్పటి వరకు సమర్పించకపోవడం వల్ల రిలీజ్ చేయబడలేదని తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులకు ఎప్పటికప్పుడు స్పందిస్తున్నామని, ఇప్పటి వరకు సి విజిల్ యాప్ ద్వారా ఇప్పటి వరకు 53 ఫిర్యాదు, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఇప్పటి వరకు 1142 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని పరిష్కరించామని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## సర్వేలన్ని కాంగ్రెస్‌వైపే ఉన్నాయి

**- పెద్దపల్లి కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం**

**- అధికార పార్టీకి, స్థానిక ఎమ్మెల్యేకు చరమగీతం పాడే సమయం వచ్చింది**

**- పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** సర్వేలన్ని ఈసారి కాంగ్రెస్ పార్టీయే ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని చెబుతున్నాయని, అటు రాష్ట్రంలో, ఇటు పెద్దపల్లిలో ఈసారి కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట విజయ రమణా రావు, మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు అన్నారు. పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ఆర్ఆర్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పెద్దపల్లి నియోజక వర్గ ముఖ్య నాయకుల, బూత్ గ్రామ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి నియోజక వర్గంలో 290 బూతులు ఉండగా 2000 మంది కాంగ్రెస్‌కార్యకర్తలున్నారని, మొత్తం 2లక్షల 37వేల ఓటర్లు ఉండగా, కాంగ్రెస్ కార్యకర్తలు కనీసం లక్షల మందికి కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను ఒక్కో ఇంటికి వెళ్లి వివరించాలని, ఆ దిశగా పార్టీ గెలుపు కోసం పని చేయాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అందరికీ న్యాయం జరిగిందని, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని అన్నారు. గత పదేళ్లుగా తెలంగాణలో అధికారంలో ఉన్న కెసిఆర్ ప్రభుత్వం, పెద్దపల్లిలో ఎమ్మెల్యే దాసరి పూర్తి



అవినీతిమయంగా మార్చారని అన్నారు. కుటుంబ పాలనతో తెలంగాణ రాష్ట్రాన్ని కల్వకుంట్ల కుటుంబం దోచుకుందని అన్నారు. ప్రజలు బిఆర్ఎస్ పాలనలో పూర్తిగా విసిగిపోయి ఉన్నారని తెలిపారు. ఇక సంక్షేమం అందించే కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ ఏర్పడటం ఖాయమని అన్నారు. అధికార పార్టీకి, స్థానిక ఎమ్మెల్యేకు ప్రజలు ఓటుతో చరమగీతం పాడే సమయం వచ్చిందని అన్నారు. ప్రతి కార్యకర్త ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ ఆదిశగా ముందుకు సాగుతూ కాంగ్రెస్‌ను చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్.రాజయ్య, జడ్పిటిసి వినుపాల ప్రకాష్ రావు, మాజీ జడ్పిటిసి యాట దివ్య రెడ్డి, కౌన్సిలర్ నూగిళ్ల మల్లయ్య, సురేష్ గౌడ్, పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.




## పంటలను పరిశీలించిన ఏడిఎ



*దమ్మపేట, నవంబర్ 2 ప్రభాతవార్త:* వ్యవసాయ సహాయ సంచాలకులు(ఏడిఎ) అఫ్జల్‌బేగం గురువారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి పంటలను పరిశీలించారు. మండలంలోని దమ్మపేటతో పాటు నాగుపల్లి, మండలపల్లి గ్రామాల్లో సాగులో ఉన్న పామాయిల్ తోటలను ఏడిఎ పరిశీలించారు. 2023-24కు గాను 4వేల ఎకరాల్లో దాదాపు 500ల మంది రైతులు కొత్తగా పామాయిల్ సాగు చేస్తున్నట్లు తెలిపారు. అయితే ప్రభుత్వం నుంచి అందే సహకారం కొరకు రైతులు సాగు చేశారా లేదా అనే అంశాలను పరిశీలించినట్లు ఏడిఎ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ చంద్రశేఖర్‌రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం దీప్తి, రవీంద్రరావు, వినోద్‌బాబు, ఆయిల్‌ఫెడ్ కంపెనీ ప్రతినిధులు సతీష్, అప్పారావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బూర్జువా పార్టీలను ఓడించాలి: కెచ్చెల



*దమ్మపేట, నవంబర్ 02 ప్రభాతవార్త:* అసెంబ్లీ ఎన్నికలలో బూర్జువా పార్టీలయిన బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను ఓడించాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కెచ్చెల రంగారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని పట్వారిగూడెంలో నియోజకవర్గ స్థాయి ఎన్నికల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహించి గిరిజన గిరిజనేతర పేదలకు పోడు భూములు, భూస్వామ్య భూములు, బంజర భూములను పంచిపెట్టి కార్మిక మహిళ విద్యార్థి యువజన సమస్యలపై నిత్యం పోరాటాలు నిర్వహిస్తున్న ప్రజాపంథా పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముద్దా భిక్షం, గోకినేపల్లి ప్రభాకర్, అమర్లపూడి రాము, నూపా భాస్కర్, కంగాల కల్లయ్య, కల్లూరి కిషోర్, నిమ్మల రాంబాబు, లక్ష్మణ్, దుర్గమ్మ, కోర్స రామకృష్ణ, ముత్యాలరావు, వాసం బుచ్చిరాజు, సరోజిని, నాగేశ్వరరావు, కాక వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు

*భువనగిరి ప్రభాతవార్త:* బొల్లేపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఫైళ్ల శేఖర్ రెడ్డి ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోద శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో 150 కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బొల్లేపల్లి గ్రామ సర్పంచ్ బుచ్చిరెడ్డి, జడల అమరేందర్ గౌడ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొల్పుల అమరేందర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు, సందెల సుధాకర్, నీల ఓంప్రకాష్ గౌడ్, మాజీ సింగిల్విండో చైర్మన్ బల్గూరి మధుసూదన్ రెడ్డి, అబ్బగాని వెంకట్ గౌడ్, ఎడ్ల సత్తిరెడ్డి, అతికం లక్ష్మీనారాయణ, ఎడ్ల సత్తిరెడ్డి, జక్క రాఘవేందర్ రెడ్డి, చిందం మల్లికార్జున్, ర్యాకెల శ్రీనివాస్, జడల యాసీల్, మూలే నాగేంద్రబాబు, కంకల మహేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# సుస్థిర పాలన బి ఆర్ఎస్‌తోనే సాధ్యం

కారేపల్లి, నవంబర్ 2, ప్రభాతవార్త : సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వ పాలన ప్రజలు గమనించారని సుస్థిర పాలన టిఆర్ఎస్ తోనే సాధ్యపడుతుందని కేసిఆర్ నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకలుగా మారాయని అని లోక్ సభలో బిఆర్ఎస్ పక్షనేత, ఖమ్మం ఎంపి నాయ నాగేశ్వరరావు అన్నారు. గురువారం వైరా నియోజకవర్గ అభ్యర్థి బానోత్ మదన్ లాల్ ఎన్నికల ప్రచారాన్ని నామ నాగేశ్వరరావే కారేపల్లి



మండలం బోటి తండాలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ తో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. వారికి గ్రామస్తులు, ఆడపడుచులు పూలతో హారతులు పట్టి, ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పాత కమలాపురంలో జరిగిన సభలో ఎంపి నామ, ఎమ్మెల్యే రాములు నాయక్ లు మాట్లాడుతూ మూడవసారి రాష్ట్రానికి



కాబోయ్ సీఎం కేసీఆర్ అని అన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం ఆలోచించి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని, ప్రతి ఇంటికి ఏదో ఇక లబ్ధి జరిగిందన్నారు. తిరిగి అధికారంలోకి రాగానే ఏమి చేస్తాం అనే విషయాలు తో మ్యానిఫెస్టో రూపంలో తెలిపారు. నామా మాట్లాడుతూ తాను ఎంపిగా పోటీ చేసినప్పుడు కారేపల్లి మండలంలో మంచి మెజార్టీ ఇచ్చారనీ, ఇప్పుడు అంత కంటే ఎక్కువ మెజర్టీ ఇవ్వాలన్నారు. అనంతరం కొత్త కమలాపురం ,దుబ్బ తండా, రేగులగూడెం, మాదారం పంచాయతీ లలో విస్తృతంగా ప్రచారం చేశారు. ప్రచారం లో మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమా శంకర్, ఎంపీపీ మాళోత్ శకుంతలా కిషోర్, జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు,వైస్ చైర్మన్ ధారావత్ మంగిలాల్, సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, సీనియర్ నాయకులు ముత్యాల సత్యనారాయణ, ఉన్నం వీరేందర్, నర్సింగ్ శ్రీనివాసరావు, బత్తుల శ్రీనివాసరావు, అడపా పుల్లారావు, ఈదర కోటేశ్వరరావు, భూక్య చందు నాయక్, జడల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు ధారవత్ పాండ్య నాయక్, జడల వసంత శంకర్, రమేష్, కో ఆప్షన్ ఎండి హనీఫ్, సర్పంచ్ లు కుమార్, సర్పంచ్ లు కుమార్, మాళోత్ కిషోర్, గుగులోత్ పద్మ, వట్టం ఉమా రాణి, శంకర్ , నాగేశ్వరరావు, ఈసం అరుణ, సకృ, రాంజీ,



ఆదినారాయణ, సొసైటీ డైరెక్టర్ లు మర్శకట్ల రోశయ్య, దేగల ఉపేందర్, నాయకులు డొంకన్ రవీందర్, జర్పుల రమేష్, ఆంగోత్ మాత్రు, జర్పుల హచ్చు, జాల సాంబ, గౌసుద్దిన్, గౌస్ పాషా, గుగులోత్ హరు, బాణోత్ కొటి, రాజు, వికాస్ సోమందుల నాగరాజు, స్థానిక నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో సమర్పించాలి





- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు 2023లో పోటీచేసే అభ్యర్థులు వారి నామినేషన్లను స్వయంగా సంబంధిత రిటర్నింగ్ అధికారుల కార్యాలయంలో అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నవంబర్ 3 శుక్రవారం నుండి అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ మొదలు కానున్న దృష్యా ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులు వారి నామినేషన్ పత్రాలను ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుందని, సువిధ పోర్టల్ ద్వారా ఆన్లైన్‌లో దరఖాస్తును సమర్పించినప్పటికి అప్లికేషన్ సక్సెస్ అయిన తరువాత వచ్చే పత్రాలపై అభ్యర్థి స్వయంగా సంతకం చేసి ఆ కాపీలను ఆర్వో కార్యాలయంలో సమర్పించాలన్నారు. నామినేషన్ కొరకు కళ్లద్దాలు, కండువ, టోపి వంటివి లేకుండా, బ్యాక్ గ్రౌండ్ తెలుపుతో అభ్యర్థి స్పష్టంగా కనిపించే పాస్ ఫోటోలు 20 ఇవ్వాలన్నారు. నామినేషన్ దాఖలుకు ఒకరోజు ముందు అభ్యర్థి పేరున ఎన్నికల ఖర్చుల కొరకు కొత్తగా బ్యాంక్ ఖాతాను ప్రారంభించాలని, ఖాతాకు సంబంధించిన వివరాలను ఆర్వో కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికల ఖర్చులు ఏవైనా 20 వేల లోపు నగదు రూపంలో అంతకు మించి జరిగే ఖర్చును చెక్కు రూపంలో చెలించాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్ వేసే అభ్యర్థుల్లో గుర్తింపు పొందిన జాతీయ లేదా రాష్ట్ర పార్టీలకు చెందిన అభ్యర్థులు ఒక ప్రతిపాదకున్ని, ఇండిపెండెంట్, రిజిస్టర్ పార్టీలకు చెందిన అభ్యర్థులు 10 మంది ప్రతిపాదకుల సంతకాలను సమర్పించాల్సి ఉంటుందని, వీరందరూ ఖచ్చితంగా సంబంధిత నియోజకవర్గానికి చెందిన ఓటర్ల అయి ఉండాలన్నారు. ప్రతిపాదకులలో ఎవరైన నిరక్షరాస్యులై సంతకం చేయలేని వారు ఉన్నట్లయితే వాఇర బోటనవేలి ముద్రను ఆర్ఓ సమక్షంలో ఇవ్వాలసి ఉంటుందన్నారు. రిజర్వు చేసిన నియోజకవర్గాలకు చెందిన అభ్యర్థులు వారి కుల ధృవీకరణ నామినేషన్ రోజు సమర్పించాలని, ధృవ పత్రాలను సమర్పించని పక్షంలో నామినేషన్ ప్రక్రియ ముగిసేలోగా, స్క్రుటిని సమయానికి ఆర్వో కార్యాలయంలో దాఖలు చేయాల్సి ఉంటుందని అన్నారు. నామినేషన్ ముందు జనరల్ అభ్యర్థులు 10 వేలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.వేలు చెక్కు లేదా చాలన్ రూపంలో సెక్యూరిటీ డిపాజిట్‌గా చెల్లించాలని, ఒక అభ్యర్థి రెండు నియోజకవర్గాలలో ఒకేసారి పోటీ చేసుకోవచ్చని తెలిపారు. నామినేషన్ సమర్పించిన రోజే ఎలక్షన్ ఏజెంట్ వివరాలను కూడా తెలియజేయాలని, అభ్యర్థులు ఎన్ని నామినేషన్‌లను సమర్పించిన రిజిష్టర్‌లో నమోదు చేసిన క్రమ సంఖ్య ఆధారంగానే నామినేషన్ పత్రాలను పరిశీలించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడా ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే విధంగా నగదు, బహుమతులు, అక్రమంగా మద్యం సరఫరాల జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎక్కడైన ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తున్నట్లు తెలిసినట్లయితే ఆ ప్రాంతం నుండి సి-వవిజిల్ మొబైల్ యాప్ ద్వారా లైవ్ లోకేషన్‌తో కూడిన ఫోటోతో ఫిర్యాదును సమర్పించాలని, ఫిర్యాదు దారుల వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, మా దృష్టికి వచ్చిన సుమోటాగా స్వీకరించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గాలలోని వాహనాల అనుమతుల కొరకు పోలీస్ నోడల్ అధికారుల ద్వారా అనుమతుల కొరకు పోలీస్‌నోడల్ అధికారుల ద్వారా ఆనుమతులను ఆరీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్ల కొరకు కావాల్సిన మౌళిక వసతులను కల్పించడం జరుగుతుందని, దివ్యాంగులు, 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులు కొరకు ప్రత్యేక సదుపాయాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి, మానకొండూర్, కరీంనగర్, హుజురాబాద్‌ల ఆర్వోలు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, కె.మహేశ్వర్, రాజు, జిల్లా రెవెన్యూ అధికారి పవన్ కుమార్, ఎసిపి అడ్మిన్ లక్ష్మి నారాయణ, బిఎస్పి పార్టీ ప్రతినిధి సిరిసిల్లా అంజయ్య, బీజేపీ పార్టీ ప్రతినిధి బీ.రమణరెడ్డి, సీపీఐ(ఎం) పార్టీ ప్రతినిధి మిల్కూరి వాసుదేవ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన చారి, ఎస్‌కే.సిరాజ్ హుస్సేన్, ఎంఐఎం పార్టీ ప్రతినిధి సయ్యద్ బర్కత్ అలీ, మెహ్మద్ అబ్బాస్ సమి, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి శ్రీనివాస్, టీడీపీ పార్టీ ప్రతినిధి కళ్యాడపు ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఎర్ర మారెమ్మ ప్రతిష్ట పుజలు



కారేపల్లి,నవంబర్ 2, ప్రభాతవార్త : సింగరేణి మండల కొత్త కమలాపురం గ్రామంలో గురువారం ఎర్రం మారమ్మ ప్రతిష్ట పూజలు ప్రారంభమయ్యాయి శనివారం ప్రతిష్టంప చేయనున్న ఎర్ర మారెమ్మ, పరమేశ్వర నవగ్రహాలకు గురువారం వేద పండితులు పూజలతో ప్రారంభించారు. నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఈ ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నారు. విటిని తిలకించటానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ప్రజలు భారీ సంఖ్యలో తరలి రావాలని నిర్వాహక కమిటీ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు.

## ఎమ్మెల్యే వాహనాన్ని తనిఖీ చేసిన పోలీసులు



కారేపల్లి, నవంబర్ 2, ప్రభాతవార్త : ఖమ్మం నుండి కారేపల్లికి బిఆర్ఎస్ వైరా నియోజకవర్గ అభ్యర్థి బానోత్ మదన్లాల్ ప్రచారం కోసం వెళుతున్న వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ వాహనాన్ని గురువారం కారేపిల్లి చెక్ పోస్ట్ వద్ద కామేపల్లి ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీ చేశారు. ఎస్సై ప్రవీణ్ కుమార్ ఎమ్మెల్యే వహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, పంపి వేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఈ చెక్ పోస్ట్ వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త: భూదాన్ పోచంపల్లి మండలం గౌస్ కొండ గ్రామంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పలువురు కాంగ్రెస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు వాకిటి జంగారేఎడ్డి ఆధ్వర్యంలో 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పకీరు లావణ్య దేవేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు వాకిటీ బాల్ రెడ్డి, దోసపాటి కృష్ణ, కొయ్యడి నరసింహ, బాలరాజ్, లింగాల శంకర్, ఉషయ్య, యుద్ధం రెడ్డి, భాను, శ్రీను, వెంకటేష్, యాదయ్య తదితరులు ఉన్నారు. వీరికి బీఆర్ఎస్ గ్రామ శాఖ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## కుంభం ప్రచార రథాలు సిద్ధం

వలిగొండ ప్రభాతవార్త: ప్రచారంలో దూసుకెల్లెందుకు, ప్రజల గుండెల్లో గుర్తుండిపోయే విధంగా, ఆకర్షనీయంగా సోనియా, రాహుల్, రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిల ఫోటోలతో మూడు రంగులతో హస్తం గుర్తు ప్రకాశించే విధంగా తయారు చేసిన వాహనాలు సిద్ధం అయ్యాయి. ప్రచారంలో భాగంగా ఊరు, ఊరు తిరిగేందుకు 6 గ్యారంటీలను ప్రజలకు వివరించేందుకు సిద్ధం అయ్యాయి. కళాకారులు దూమ్ దామ్ నిర్వహించేందుకు ప్రత్యేక రథాలను ఏర్పాటు చేశారు.

## ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

**- ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య**

*కల్లూరు, నవంబర్ 02, (ప్రభాతవార్త*

కల్లూరులో నిర్వహించిన సత్తుపల్లి నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేసిన బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు, అభిమానులకు సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ధన్యవాదాలు తెలిపారు. గురువారం కల్లూరులో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో సండ్ర మాట్లాడుతూ సీఎం సభని జయప్రదం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, సహకరించిన పోలీస్ శాఖకు, మీడియా మిత్రులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, డిసిసిబి డైరెక్టర్ బోబోలు



లక్ష్మణరావు, ఎఎంసి వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, సొసైటి చైర్మన్ కీసర వెంకటేశ్వరరెడ్డి, జట్పి మండల కోఆప్షన్ సభ్యులు ఎండి. ఇస్మాయిల్, కమ్మి, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, మండల సెక్రటరి కొరకొప్పు ప్రసాద్, నాయకులు బొప్పన రామారావు, మద్దినేని శ్రీనివాసరావు, మేకల కృష్ణ, దేవరపల్లి భాస్కరరావు, సర్పంచ్‌లు గంగవరపు శ్రీనివాసరావు, భైరెడ్డి నరసింహారెడ్డి, శీలం సత్యనారాయణరెడ్డి, గొల్లమందల ప్రసాద్, నాయకులు, ఆలయ డైరెక్టర్లు అజ్మీర జమలయ్య, రాచమళ్ల నాగేశ్వరరావు, బాణోతు బాలు, పాలడుగు శంకర్‌రావు, సోషల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిని ప్రకటించకపోవడంతో కార్యకర్తల్లో ఆగ్రహం

### కాంగ్రెస్‌కు ఇంకా బుద్ధి రాదా అని శాపనార్థాలు...

*తల్లాడ, నవంబర్ 02, (ప్రభాతవార్త*

అసెంబ్లి ఎన్నికలకు సంబంధించి శుక్రవారం నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అవుతుండగా సత్తుపల్లి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం అభ్యర్థిని ప్రకటించకపోవటం పట్ల కాంగ్రెస్ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తిరిగి స్థానిక శాసనసభ్యుడు సండ్ర వెంకట వీరయ్యను అధిష్ఠానం ప్రకటించగా ఆయన ప్రచారాన్ని ముమ్మరం చేయడంతో పాటు



20 రోజుల వ్యవధిలో ఐటి శాఖా మంత్రిని, ముఖ్యమంత్రిని నియోజకవర్గానికి ఆహ్వానించి సమావేశం ఏర్పాటు చేయగా పది సంవత్సరాల నుండి కాంగ్రెస్ ప్రతిపక్షంగానే ఉన్నా అధినాయకత్వం నేటి వరకు అభ్యర్థిని ప్రకటించకపోవడం చూస్తుంటే కాంగ్రెస్ అధిష్ఠానం దున్నపోతు మీద వర్షం కురిసిన చందంగా ఉందని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పటిష్ఠంగా ఉండగా కాంగ్రెస్ నుండి గతంలో రెండు గ్రూప్‌లు ఉండగా, ఇటీవల తుమ్మల, పొంగులేటి వర్గాలతో కలిపి నాలుగు గ్రూప్‌లుగా ఉన్నా కలిసి పనిచేయాలని కుర్నవల్లిలో జరిగిన సమావేశంలో నిర్ణయించుకున్నా అధిష్ఠానం అభ్యర్థిని ఎంపిక చేయకపోవడం పట్ల ఆగ్రహంతో కార్యకర్తలున్నారు. 20 రోజుల నుండి బీఆర్ఎస్ అభ్యర్థి ప్రచారం చేస్తుండగా కాంగ్రెస్‌కు బీమ కుట్టినట్లుగా కూడా లేకపోవడం చూస్తుంటే భవిష్యత్తులో రాజకీయ భవిష్యత్తులో ప్రధాన పార్టీల ప్రచారం ఎలా ఉంటుందో వేచి చూడాల్సి ఉంది.

## తొలి మలిదశ ఉద్యమకారులకు గుర్తింపు లేకుండా పోయింది

### - కోదండరామ్ ముందు ఉద్యమకారుల ఆవేదన

*తల్లాడ, నవంబర్ 02, (ప్రభాతవార్త*

తొలి దశ, మలి దశ ఉద్యమంలో పనిచేసిన నాయకులకు, కార్యకర్తలకు బీఆర్ఎస్‌లో గుర్తింపు లేకుండా పోయిందని తెలంగాణ జనసమితి జేఏసి మాజీ చైర్మన్, తెలంగాణ విద్యావంతుల వేదిక మాజీ అధ్యక్షుడు అయిన కోదండరామ్ ముందు ఉద్యమకారులు ఆవేదన వ్యక్తం చేశారు. తల్లాడకు చెందిన టి. రామకోటంరాజు (డిఆర్‌కె. రాజు), రసమయి కళాసమితి అధ్యక్షులు రావుల గోపిగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. మలిదశ ఉద్యమంలో బీఆర్ఎస్ జెండాలు పట్టుకుని తెలంగాణకు



మద్దతు కల్పించాలని ప్రచారం చేసిన తాము ప్రజల నుండి అవహేళనకు గురయ్యామని, ఆనాడు తమ శ్రమను గుర్తించని నాయకులు నేడు తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ఎంజాయ్ చేస్తున్నారని కోదండరామ్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున కొనసాగుతున్న సమయంలో ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్, టిడిపి నాయకులు ఉద్యమాన్ని అణగదొక్కటం కోసం ప్రయత్నించారని బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వారే అసలైన కేసీఆర్‌కు వారసులుగా నటిస్తున్నారని ఆరోపించారు. తనకు కనీసం కళాకారుడిగా కూడా గుర్తింపునివ్వకుండా పోయిందని గోపిగౌడ్ కోదండరామ్ ముందు కంట తడి పెట్టారు. రామకోటం రాజు మాత్రం ఉద్యమంలో ఆనాడు జెండాలు పట్టుకుని రోడ్ల వెంట తిరగగా, నేడు బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులకు గుర్తింపు లేకుండా పోయిందని ఆరోపించగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కళాకారులకు గుర్తింపు వస్తుందని కోదండరామ్ తెలిపారు.

## రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గెలిపించాలి

*కురవి, నవంబర్02, (ప్రభాతవార్త*

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని మండలంలోని బలపాల గ్రామపార్టీ అధ్యక్షుడు నామ సైదులు పిలుపునిచ్చారు. గురువారం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత తొమ్మిది సంవత్సరాలలో సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించామన్నారు. బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. సిఎం కేసిఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరిగిందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో, నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముండ్లరమేష్, వెంకన్న, ఉపేందర్, లక్ష్మినారాయణ గ్రామపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.కాగా మండలంలోని బారాస నాయకులు, కార్యకర్తలు భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ గెలుపు కోసం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## సురేష్ అన్న ఆశయ సాధనకై పోరాడుదాం

*మహబూబాబాద్ రూరల్, నవంబర్02, (ప్రభాతవార్త*

భూమికోసం, భుక్తికోసం, పీడిత ప్రజల విముక్తి కోసం సాగుతున్న విప్లవోద్యమంలో అసువులుబాసిన సురేష్ అన్న ఆశయ సాధనకై ఉద్యమించాలని "న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మండల వెంకన్న పిలుపునిచ్చారు. కంబాలపల్లి, బొడగుట్టతండా, రంగశాయిపేట గ్రామాల్లో జెండాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె బాబన్న, గుజ్జు దేవేందర్, హలావత్ లింగన్న, సామ పాపయ్య, పాల్గొన్నారు.

## ఈవీఎం, వివి ప్యాట్‌లపై ప్రచారం ప్రారంభం

*మహబూబాబాద్, నవంబర్02, (ప్రభాతవార్త*

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈవీఎం, వివి ప్యాట్ ప్రచార కార్యక్రమాలను కలెక్టర్ శశాంక అదనపుకలెక్టర్ డేవిడ్‌తో కలసి గురువారం ప్రారంభించారు. ఉద్యోగులందరు ఓటరు హెల్ప్‌లైన్ యాప్ ను డౌన్‌లోడ్ చేసుకొని ఓటుహక్కును పరిశీలించుకోవాలని, బాధ్యతగా ఓటు వేయాలని కోరారు.

# సత్తుపల్లి వార్త

## పుల్లయ్య బంజర్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



*కల్లూరు, నవంబర్ 02, (ప్రభాతవార్త*

సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామానికి చెందిన 50 కుటుంబాలు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొండూరు వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో పెద్దబోయిన నరసింహారావు, సాయి, పెద్దబోయిన వెంకి, బుర్రి వీరయ్య, కిష్టంశెట్టి కొండలు, మాడిశెట్టి శ్రీను, బుర్రి కళ్యాణ్, రంగు లక్ష్మణరావు, వైఎస్. బుర్రి, వెంగ వెంకట్రామయయ, జక్కు కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## రైతులకు ఆటంకం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలి



*తల్లాడ, నవంబర్ 02, (ప్రభాతవార్త*

రైతులకు ఆటంకం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు ఆధ్వర్యంలో గురువారం రైతులతో కలిసి ఏడీఈకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లాడ సబ్ స్టేషన్ పరిధిలోని అన్నారుగూడెం, బిల్లుపాడు గ్రామాలకు వ్యవసాయ మోటార్లకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగించే అంశంపై ఏడీఈకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గాదె కృష్ణారావు, రైతులు కొనకంచి మల్లారెడ్డి, కొమ్మినేని రామారావు, దీవెల సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో ఘనంగా సమాధుల పండుగ



*తల్లాడ, నవంబర్ 02, (ప్రభాతవార్త*

తల్లాడలో ఘనంగా సమాధుల పండుగ నిర్వహించారు. గురువారం కార్యక్రమం మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో నిర్వహించి మృతులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దామవరపు నరసింహారావు, బుజ్జి, పాస్టర్లు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి కందాళను మరోసారి ఆశీర్వదించండి

## -కందాళ కుమార్తె దీపిక ఇంటింటి ప్రచారం

*నేలకొండపల్లి, నవంబర్ 2 (ప్రభాతవార్త):*
పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్ధి కందాళ ఉపేందరరెడ్డిని మరొక సారి ఎమ్మెల్యేగా గెలిపించి ఆశీర్వదించాలని కోరుతూ కందాళ ఉపేందరరెడ్డి కుమార్తె కందాళ దీపిక గురువారం నేలకొండపల్లి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఆమె ప్రజలకు వివరిస్తూ ప్రచారం సాగించారు.



బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందరరెడ్డి సొంత డబ్బులు వెచ్చించి చేసిన అభివృద్ధి పనులను గురించి ఆమె ప్రజలకు వివరించి చెప్పారు. నిరుద్యోగులకు కోచింగ్, మృతి చెందిన బాధితుల కుటుంబాలకు రూ.10వేలు ఆర్థిక సహాయం, రైతుల పొలాలకు వెళ్ళే రహదారుల మరమ్మత్తు పనులు వంటి వాటిని ఆమె వివరిస్తూ గ్రామంలో ఎన్నికల ప్రచారం చేసారు. బిఆర్ఎస్ అభ్యర్ధి కందాళ ఉపేందరరెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మి, నేలకొండపల్లి సర్పంచ్ రాయపూడి నవీన్, ఎండి వాజిద్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవీటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నం బూరి సత్యనారాయణ, సామాలకోటేశ్వరరావు, లింగం యలమంద, పగిడికత్తులరాంబాబు పాల్గొన్నారు.




## బిఆర్ఎస్‌లో 16 కుటుంబాలు చేరిక



*నేలకొండపల్లి, నవంబర్ 2 (ప్రభాతవార్త):*
నేలకొండపల్లి గ్రామంకు చెందిన నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కుమ్మరికుంట్ల పుల్లయ్యతో పాటు మరొక 16 కుటుంబాలు గురువారం ఖమ్మం క్యాంపు కార్యాలయం నందు పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందరరెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారందరికి కందాళ ఉపేందరరెడ్డి గులాబి కండువాలను కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, మండల బిఆర్ఎస్ నాయకులు ఎస్.కే.హుస్సేన్, లింగం యలమంద, కొండపల్లి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## భారీ మెజారిటీతో కాంగ్రెస్ గెలుపే ధ్యేయం



*కామేపల్లి,నవంబర్ 2, (ప్రభాతవార్త ):*
తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో చైర్మెన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కామేపల్లి మండలం పాతలింగాల గ్రామంలో మాజీ మంత్రి, దివంగత నేత రాంరెడ్డి వెంకటరెడ్డి సోదరుడు తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్ రెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిసి రానున్న ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునేలా రూపొందించిన ప్రణాళిక తదితర అంశాలపై రాష్ట్ర యువజన నాయకుడు రాంరెడ్డి చరణ్ రెడ్డితో పాటుగా జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులతో సుదీర్ఘంగా చర్చించారు. కార్యక్రమిన్ని ఉద్దేశించి రాంరెడ్డి గోపాల్ రెడ్డి ప్రసంగిస్తూ ఎలాంటి పార్టీలోనైనా చిన్న చిన్న మనస్పర్ధలు వస్తూ పోతూ ఉంటాయని అవన్నీ పక్కన పెట్టి గతంలో కంటే కామేపల్లి మండలంలో ఎక్కువ మెజారిటీ సాధించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధిని భారీ మెజారిటీతో గెలిపించాలని నాయకులకు, కార్యకర్తలకు, రాంరెడ్డి అభిమానులకు పిలుపు నిచ్చారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రసంగిస్తూ ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర నలుమూలలా అభిమానుల్ని సంపాదించుకున్న ఘనత రాంరెడ్డి కుటుంబానికి ఉన్నదని కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే నాయకునితో పాటుగా ప్రతీ ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా దివంగత నేత వెంకటేరెడ్డి ఎలాగైతే కాపాడుకున్నారో ఇకముందు కూడా అదేవిధంగా కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఖమ్మం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గింజల నరసింహా రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఉప అధ్యక్షుడు రెడబోతే గోపిరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, రామ్ రెడ్డి జగన్నాథ రెడ్డి, మాలోత్ శంకర్ నాయక్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు చల్ల మలయ్య, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బి.అనురాధ, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దేవల రామకృష్ణ, సర్పంచులు మాలోత్ రామ్ చందర్, ధరావత్ బాలు నాయక్, కిన్నెర నాగయ్య, భూక్య విజయ మోహన్, సొసైటీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా నాయకులు మద్దినేని రమేష్ బాబు, రామ్ రెడ్డి లక్ష్మీకాంతరెడ్డి, అప్పన పిచ్చయ్య, దీను, కిషన్, ఉప సర్పంచ్ భూక్య సునీత శ్రీరాములు, నాగేశ్వరావు, బాబు,సోషల్ మీడియా ఇంఛార్జి ఆలోతన మోహన్ నాయకులు మాలోత్ బావ్ సింగ్, మాలోత్ ప్రేమ్ కుమార్, సిరివపురపు రవి, నల్లమోగు వెంకట నరసయ్య డి.వేణు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, చామంతేల విశ్వనాథం, కోలా వెంకటేశ్వర్లు, కోటయ్య, గోపి, బాలు నాయక్, భూక్యలాలు, కొర్ర రాములు, చెరుకుమల్ల బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాయగూడెం ఉపసర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక

*నేలకొండపల్లి, నవంబర్ 2 (ప్రభాతవార్త):*



రాయగూడెం గ్రామ ఉపసర్పంచ్ గోగుల ఈశ్వరమ్మ, మాజీ ఎంపిటిసి మెంబర్ నూరేపల్లి రామారావు, సొసైటీ డైరక్టర్ తీగల రమణయ్యతో పాటు మరి కొందరు గురువారం ఖమ్మంలోని కా ్యంపు కార్యాలయం నందు పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్ధి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్‌లో చేరిన వారందరికి ఆయన కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## 20 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరిక



*కామేపల్లి,నవంబర్ 2, (ప్రభాతవార్త ):*
కామేపల్లి మండలం పాత లింగాల గ్రామంలో గురువారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టిపిసిసి ప్రచార కమిటీ కో- కన్వీనర్ శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి గోపాల్ రెడ్డిల సమక్షంలో జగన్నాథ తండా కు చెందిన బానోతు దిను, కిషన్ ల ఆధ్వర్యంలో ఆ గ్రామానికి చెందిన 20 కుటుంబాలకు చెందిన బీ ఆర్ఎస్ పార్టీవారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించడం జరిగింది.

వీరిలో వర్స సుదర్శన్, కోలం విశ్వనాథం, కోలం శేఖర్, కోలం రమేష్, కొర్ర హరి సింగ్, కుర్ర రమేష్, భూక్య శేఖర్, తదితరులు ఉన్నారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి చరణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, మాలోత్ శంకర్ నాయక్ ఉపాధ్యక్షులు గోపిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, జిల్లా నాయకులు మద్దినేని రమేష్ బాబు, అప్పన పిచ్చయ్య, పుచ్చకాయల వీరభద్రం, మండల నాయకులు చల్ల మల్లయ్య, దేవేండ్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయ బద్ధంగా సమాధుల పండుగ



*కామేపల్లి,నవంబర్ 2, (ప్రభాతవార్త ):*
కామేపల్లిలో సమాధుల పండుగను క్రైస్తవ సోదరులు గురువారం సాంప్రదాయబద్దంగా అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఆర్సీం చర్చిలో పండుగ ప్రాధాన్యతను కారేపల్లి విచారణ గురువులు రెవరెండ్, కె ప్రకాష్ క్రైస్తవ సోదరులకు వివరించారు. మృతి చెందిన చిలుముల బిక్షం (ప్రకాశం) మంగమ్మ దంపతుల ఆత్మ శాంతికై కుటుంబాకులతో కలిసి ప్రార్ధన నిర్వహించారు. అదే విధంగా ప్రతి సమాధి వద్దకు వెళ్ళి మృతి చెందిన వారి ఆత్మ శాంతికై కుటుంబీకులతో కలిసి ప్రార్ధన నిర్వహించారు. క్యాండిల్స్ వెలిగించి ప్రార్ధనలు నిర్వహించారు. వారి జ్ఞాపకాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. మృతుల కుటుంబ సభ్యులకు మనోధైర్యం కొరకు కూడా ప్రార్ధన చేశారు. తొలుత చిప్పలపల్లి కమలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని వారి కుటుంబీకులు నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ప్రార్ధన చేశారు. కమల్మ, వీరస్వామి దంపతుల ఆత్మశాంతికై పూజ నిర్వహించారు. అదే విధంగా చిలుముల భద్రమ్మ, మార్కపూడి నాగలక్ష్మీ సమాది వద్ద వారి కుటుంబ సభ్యులతో కలిసి ప్రార్ధన చేశారు. ఈ కార్యక్రమంలో పంతులు శీలపాక వీరభద్రం, క్రైస్తవ సోదరులు చిప్పలపల్లి రఘుపతి, బుట్టి ప్రభాకర్, బుట్టి గోపి, మార్కపూడి రాంబాబు, బుట్టి నాగరాజు, చిలుముల శ్రీనివాస్, రమేష్, సర్వయ్య, చంద్రశేఖర్, చిప్పలపల్లి ప్రవీణ్, తేలూరి కురపమ్మ, సైదమ్మ, చిప్పలపల్లి కీర్తి తదితరులు పాల్గొన్నారు.

## కందాళ గెలుపునకు కృషి చేయాలి



*తిరుమలాయపాలెం, నవంబర్ 2, (ప్రభాతవార్త ):*
తెలంగాణ ప్రభుత్వం చపట్టిన సంక్షేమ అభివృద్ధి పనులకు ఆకర్షితులై పలు పార్టీలకు చెందిన ప్రజలు స్వచ్ఛందంగా బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ గురువారం పేర్కొన్నారు. పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ నందు ఆయన సొంత గ్రామమైన పిండిప్రోలు గ్రామానికి చెందిన సీపీఎం, ప్రజాపంథా, కాంగ్రెస్ పార్టీలకి చెందిన కార్యకర్తలు, నాయకులు తాత మధు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఆయన బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ....రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ 3వ సారి అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. ప్రతి కార్యకర్త ఎమ్మెల్యే కందాళ గెలుపు కొరకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు భాషబోయిన వీరన్న, చామకూరి రాజు, పరికపల్ల చంద్రశేఖర్, మందా నాయక్, చింతనిప్పు కృష్ణ, చైతన్య, ఎంపీటీసీ సభ్యులు పులుగుజ్జు వెంకటేశ్వర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా రామయ్య కళ్యాణం

**-ఘనంగా కోటి తలంబ్రాల**

**వరి పంటకు సీమంతం**

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం వైభవోపేతంగా జరిగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకుని వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహాత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా



తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణ అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

**-ఘనంగా కోటి తలంబ్రాల వరి పంటకు శ్రీమంతం**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి సన్నిధిలో కోటి తలంబ్రాల వరి పంటకు గురువారం సీమంతం పూజ నిర్వహించారు. కోరుకొండకు చెందిన శ్రీకృష్ణచైతన్య సంఘం



అధ్యక్షుడు కళ్యాణ అప్పారావు బృందం గత 13 ఏళ్ళుగా భద్రాద్రి శ్రీసీతారాముల కళ్యాణికి స్వయంగా వరి పంటను పండించి గోటితో వలిచిన తలంబ్రాలను సమర్పిస్తుంటారు. వరి పంట పొట్ట దశకు రావడంతో వరిమొక్కలను గురువారం భద్రాద్రి రామయ్య సన్నిధికి తీసుకుని అర్చకస్వాములచే సీమంతం వేడుకను నిర్వహించారు. ముందుగా వీరికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి, అధికారులు దేవస్థాన మర్యాదలతో స్వాగతం పలికారు. అర్చకస్వాములు ఈ సీమంతం తతంగు ఘనంగా నిర్వహించారు.

# మరోసారి అవకాశం ఇస్తే మూడింతలు అభివృద్ధి

**-5న ఖమ్మం, కొత్తగూడెంలో ప్రజా ఆశీర్వాద సభలు**

**-ఖమ్మం నియోజకవర్గానికి మంత్రి పదవి ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుంది**

**-రూ.253కోట్లు కేవలం రఘునాధపాలెం మండలానికి కేటాయించాం**

**-అభివృద్ధి కార్యక్రమాలు అన్ని కేవలం ఈ 5 ఏళ్లలో మాత్రమే జరిగాయి**

**-మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ.. కేసీఆర్ తొలి విడత ప్రజా ఆశీర్వాద సభల్లో భాగంగా ఖమ్మం జిల్లాలో మొదటి సభ పాలేరులో జరిగిందని, ఇప్పటివరకు ఏర్పాటు చేసిన 3 సభలు విజయవంతం అయ్యాయని, ప్రజా ఆశీర్వాద సభలతో ప్రజల్లో బీఆర్ఎస్ పార్టీకి ఉన్న నాడి తెలుస్తుందని, కేసీఆర్ సభా ప్రాంగణం నుండి అడిగిన ప్రతి ప్రశ్నకు అనూహ్యస్పందన లభించిందని, కేసీఆర్ మీద ప్రేమ ప్రజల్లో ఆవగింజ అంతైన తగ్గలేదని, ఆయన సభకు ప్రజలు స్టేడియంలో ఎంత మంది ఉన్నారో, సభా ప్రాంగణం బయట కూడా అంతే మంది ఉన్నారని, ఆదివారం 5వ తేదీన ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాల మైదానంలో సభ జరుగుతుందని తెలిపారు. ఆ రోజు రెండు సభలు ఉన్నాయని, ఒకటి ఖమ్మం, రెండవది కొత్తగూడెం అని, ఈ సభను విజయవంతం చేయండని, నా విజయంతోపాటు, ఖమ్మం జిల్లాలో ఉన్న 10 మంది అభ్యర్థుల విజయాలను కాంక్షిస్తూ సభా ఏర్పాటు జరుగుతుందని అన్నారు. ఆ ప్రాంగణంలో వేలాది మంది ప్రజలు పట్టే అవకాశం ఉందని, ముఖ్యమంత్రి కేసీఆర్ సభ విజయవంతానికి పోలీస్ వారు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా ఆశీర్వాద సభకు కొద్ది సమయమే ఉంటుందని, ప్రజలు త్వరగా సభా ప్రాంగణానికి చేరుకోవాలని సూచించారు. చలికాలం కావడంతో సన్ సెట్ త్వరగా అవుతుందని, హెలికాప్టర్ వెళ్లేందుకు వాతావరణం అనుకూలించదని, కాబట్టి ప్రజలు సభా ప్రాంగణానికి త్వరగా చేరుకోవాలని అన్నారు. ప్రజా ఆశీర్వాద సభకు ఏర్పాటు అన్ని జరుగుతున్నాయని తెలిపారు. ఈ 75 సంవత్సరాలలో ఖమ్మం నియోజకవర్గానికి మంత్రి పదవి ఇచ్చినా ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని, ఖమ్మం మెడికల్ కళాశాల పెట్టాలని 75 సంవత్సరాలలో ఏ పార్టీకి ఆలోచన రాకపోవడం దురదృష్టకరం అని అన్నారు. నేను భూమి పుత్రుడిని కాబట్టి ఇక్కడ అభివృద్ధి చేయాలని అనిపిస్తుందని, ప్రత్యర్థి అభ్యర్థి హయాంలో ఖమ్మంలో వాటర్ ట్యాంకర్లు తిరిగేవని అంటున్నారని, అవును ఆ సమయంలో నా అక్క, చెల్లెళ్ల నీటి కోసం ఎంత అవస్థ పడ్డారో మీ మాటాల్లోనే తెలుస్తుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఏర్పడిన ఏకైక మండలం రఘునాధపాలెం మాత్రమే అని, రూ.253కోట్లు కేవలం రఘునాధపాలెం మండలానికి కేటాయించామని, ఖమ్మంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు అన్ని కేవలం ఈ 5 ఏళ్లలో మాత్రమే జరిగాయని అన్నారు. నోటిఫికేషన్ రాకుండానే పొట్లల్లో కత్తులు దింపుతున్నారని, పేగులు తెగేలా కత్తులు దింపుతున్నారు మీ కార్యకర్తలు మండిపడ్డారు. మరొకసారి నాకు అవకాశం ఇస్తే రెండు, మూడు ఇంతలు అభివృద్ధి చేసి చూపిస్తా అని అన్నారు. అనంతరం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ.. బుధవారం సత్తుపల్లి సభను విజయవంతం చేసిన ప్రజలకు ధన్యవాదాలు అని తెలిపారు. దేవుడి దయ వల్ల సభకు సంబంధించి ఏ ఒక్క గటన జరగకపోవడం అదృష్టం అని, సభతో సత్తుపల్లి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపిందని, ఆ ఉత్సాహంతో ఎన్నికల్లో గెలుపొంది తీరుతామని అన్నారు. ఖమ్మం నగర అభివృద్ధిలో మంత్రి పువ్వాడ అజయ్ కృషి ఎనలేనిదని, కొంతమంది నాయకులు బీఆర్ఎస్ పార్టీలో ఉంటే అప్పుడు 10కి 10 స్థానాలు ఎందుకు గెలవలేదని, వీళ్ళు ఎవ్వరూ కాంగ్రెస్ పార్టీలో లేని సమయంలో కాంగ్రెస్, టీడీపీ పార్టీలకు 8 స్థానాలు వచ్చాయని, రాజకీయాలకు ఖమ్మం నిలయమని అన్నారు. సీఎం కేసీఆర్ ఖమ్మం జిల్లాకు ఏ అన్యాయం చేయలేదని, కేవలం ఒక్క సీట్ ఇచ్చినా అభివృద్ధిలో మాత్రం ఖమ్మంను అభివృద్ధిపథంలో ముందుంచారని, సత్తుపల్లిలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి అయ్యిందని, సీఎం కేసీఆర్ సహకారంతో సత్తుపల్లిలో ఒక్క మట్టి రోడ్డు లేదు అంటే అతిశయోక్తి కాదు అన్నారు. గ్రామల్లో 80 శాతం సిమెంట్ రోడ్డు నిర్మించామని తెలిపారు. సభా ప్రాంగణాలు ప్రజల్లో ఇంత ఉత్సాహంతో జరుగుతున్నాయి అంటే అర్థం బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందినట్లేనని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10కి 10 సీట్లు బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధిస్తారని అన్నారు. అనంతరం ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ.. 5వ తేదిన ఖమ్మం జిల్లా హెడ్ క్వార్టర్, కొత్తగూడెం జిల్లా హెడ్ క్వార్టర్‌లో జరిగే ప్రజా ఆశీర్వాద సభ జరగనుందని, సీఎం కేసీఆర్ ఇప్పటివరకు నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలు అన్ని విజయవంతం అయ్యాయని, ఖమ్మం ఎమ్మెల్యే అభ్యర్థి పువ్వాడ అజయ్ విజయాన్ని కాంక్షిస్తూ సభ ఏర్పాటు జరగనుందని, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కమిటీ తరఫున ఇతర ప్రాంతాల నుండి ప్రజలు కదిలి రావాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి పువ్వాడ అజయ్ నాయకత్వంలో నిర్వహించారని, 10 సంవత్సరాలుగా ఖమ్మం ఎమ్మెల్యేగా ఉన్నా, మంత్రి ఉన్నా ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు అందిన వారు సభకు వచ్చి విజయంతం చేయాలని కోరారు. అనంతరం ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ.. బుధవారం జరిగిన సత్తుపల్లి, ఇల్లందు ప్రజా ఆశీర్వాద సభలు విజయవంతం అయ్యాయని, 5వ తేదిన ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ గ్రౌండ్‌లో ప్రజా ఆశీర్వాద సభ జరగనుందని, ఖమ్మం నియోజకవర్గం నుండి సుమారు లక్ష మంది వచ్చి సభను విజయవంతం చేయాలని, ఇల్లందులో గతంలో చిన్న చిన్న సభలు జరిగి ఉంటాయని, కానీ అతి పెద్ద సభ జరిగి, విజయవంతం అవ్వడం ఇదే ప్రథమమని, నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి పువ్వాడ అజయ్ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు.





## ఈవీఎంల స్ట్రాంగ్‌రూం పరిశీలన

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్02:

పినపాక నియోజకవర్గం-110(ఎస్టీ)లో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మణుగూరు జడ్పీ కో-ఎడ్యుకేషన్ హైస్కూల్ నందు ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూంను గురువారం పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ గురువారం పినపాక నోడల్ ఆఫీసర్, మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేందర్‌రావుతో కలిసి పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను సైతం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్వో, మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డి పాల్గొన్నారు.

**-ఏడూళ్ల బయ్యారం చెక్ పోస్ట్‌ను సందర్శించిన అధికారులు..**

పినపాక మండల ఏడూళ్ల బయ్యారం వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌ను గురువారం పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ గురువారం పినపాక నోడల్ ఆఫీసర్, మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేందర్‌రావుతో కలిసి పరిశీలించారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన దగ్గర నుంచి పోలీసులు తనిఖీలు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. నిరంతరం చెక్ పోస్ట్ వద్ద పోలీసులు వాహనాలను చెక్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏడూళ్ల బయ్యారం సీఐ శివప్రసాద్ పాల్గొన్నారు.

## జిల్లా అథ్లెటిక్స్ పోటీల్లో సత్తా చాటిన గౌరవరం విద్యార్థినిలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఈ నెల 01వ తేదీన జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్ 17 బాలికల అథ్లెటిక్స్ పోటీలలో దుమ్ముగూడెం మండలం గౌరవరం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలు సత్తా చాటారు. 1500ల మీటర్లు, 3 వేల మీటర్ల పరుగు పందెంలో 10వ తరగతి చదువుతున్న కుంజా సమ్మక్క ఉమ్మడి జిల్లాలో ప్రథమ స్థానంలో గెలిపించింది. 1800ల మీటర్ల పరుగుపందెంలో 9వ తరగతి చదువుతున్న మడకం జేష్ఠవి ప్రథమ స్థానంలో గెలుపొందగా 1800ల మీటర్ల పరుగు పందెంలో 9వ తరగతి చదువుతున్న బుద్దుల అనూష ద్వితీయ స్థానంలో నిలిచింది. అథ్లెటిక్స్ పోటీల్లో సత్తా చాటిన విద్యార్థినిలు త్వరలో హన్మకొండలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్.ఎం డీ.సుజాత తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో సత్తా చాటిన విద్యార్థినిలను పలువురు ఉపాధ్యాయులు తోటి విద్యార్థిని, విద్యార్థులు అభినందించారు. ఈ అభినందన కార్యక్రమంలో ఉపాధ్యాయులు పీ.నాగేశ్వరరావు, కే.నాగేశ్వరరావు, ఐ.అనసూయ, మూర్తి,పీ.డీ కే.వెంకటేశ్వరరావు, పీఈటీ కే.వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పదీక్ష స్వాముల అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పువ్వాడ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



ఖమ్మం నగరంలోని 10వ డివిజన్ చైతన్య నగర్ నందు శ్రీ ధర్మ శాస్త్ర అన్నదాన సేవ సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలం రోజులు అయ్యప్ప దీక్ష స్వాములకు అన్న ప్రసాద వితరణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఖమ్మం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొన్నారు. ముందుగా అయ్యప్ప స్వామి మండపంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మేకల హనుమంతరావు, 11వ డివిజన్ కార్పొరేటర్ సరిపూడి రమాదేవి సతీష్, పొన్నం వసంత్, అట్లూరి మధు, పుల్లం రాజు, వల్లభనేని రామారావు, బత్తుల మురళి, సరిపూడి గోపి తదితరులు పాల్గొన్నారు.